www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 7 మే 2024
12 పేజీలు





ఏలూరు
పశ్చిమ గోదావరి

నోట్ల కట్టలు తెగుతున్నాయ్..!



- ఇంటింటికీ ప్రచారం పేరుతో ఓట్ల కొనుగోలు మొదలు
- ఓటుకు రూ.వెయ్యి చొప్పున అందిస్తూ గాలం
- 'పోలవరం'లో యథేచ్ఛగా ఓట్ల కొనుగోలు - మిగిలినచోట్లా రంగం సిద్ధం
- పోస్టల్ బ్యాలెట్‌కు రూ.1500 నుంచి రూ.2 వేలు
- పలుచోట్ల ఓటర్లకు గాజు గ్లాసు అందజేత
- కోట్లు కుమ్మరిస్తున్న ప్రధాన పార్టీలు
- నగదు పంపిణీ అడ్డుకునేందుకు కానరాని కనీస చర్యలు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు ప్రధాన పార్టీలైన టిడిపి కూటమి, వైసిపి అభ్యర్థులు బరి తెగించారు. నోట్ల కట్టలు కుమ్మరిస్తూ ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు ఇప్పటి నుంచే ప్రలోభాలు ప్రారంభించేశారు. గతంలో ఎన్నికల ముందు రోజు జరిగే నగదు పంపిణీ ఈసారి వారం రోజుల ముందుగానే ప్రారంభమైన పరిస్థితి ఉంది. ఇంటింటికీ ప్రచారం పేరుతో నగదు పంపిణీ జరిగిపోతుంది. దీనికోసం స్థానికులను కాకుండా ఇతర జిల్లాలకు చెందిన వ్యక్తులను ఉపయోగిస్తున్నట్లు జనం చెబుతున్నారు. పోలవరం నియోజకవర్గంలో ఓటుకు రూ.వెయ్యి చొప్పున అధికార పార్టీ యథేచ్ఛగా పంపిణీ సాగిపోతుంది. ఒకటి, రెండు రోజుల్లో ప్రతిపక్ష పార్టీ నాయకులు సైతం డబ్బు పంపిణీకి రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. కొన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థులిద్దరూ ఒక అవగాహనకు వచ్చి ఓటుకు ఎంత పంపిణీ చేయాలో నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇరువురు ఓటుకు రూ.వెయ్యి చొప్పున పంపిణీ చేయాలని కొన్నిచోట్ల, ఓటుకు రూ.500 చొప్పున ఇవ్వాలని మరికొన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థులిద్దరూ ఒక అవగాహనకు వచ్చినట్లు తెలిసింది. ఓట్ల కొనుగోలును అడ్డుకునేందుకు అధికారులు కనీస చర్యలు తీసుకున్న దాఖలాలు కన్పించడం లేదు. నగదు పంపిణీని అడ్డుకునేందుకు అధికారులు ఎటువంటి ప్రణాళికలు అమలు చేస్తున్నారో కూడా తెలియని పరిస్థితి ఉంది. చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు మినహాయిస్తే ఓటర్లకు నగదు పంపిణీ జరగకుండా కనీస చర్యలు తీసుకుంటున్న పరిస్థితి ఎక్కడా లేదు. ఓటర్లకు నగదు పంపిణీ చేసి ఓట్లు కొనుగోలు చేయడం సర్వసాధారణం అన్నట్లు అధికారులు వ్యవహరిస్తున్నారనే విమర్శలు విన్పిస్తున్నాయి. కొన్ని నియోజకవర్గాల్లో తమ గుర్తు తెలిసేలా ప్రతి ఓటరుకూ గాజు గ్లాసు అందిస్తున్న పరిస్థితి ఉంది. డ్వాక్రా సంఘాలను పిలిపించి ఒక్కో గ్రూపునకు పెద్దఎత్తున తాయిలాలు ఎర చూపుతున్న పరిస్థితి అన్ని నియోజకవర్గాల్లోనూ యథేచ్ఛగా సాగిపోతుంది. పోస్టల్ బ్యాలెట్‌కు ఏలూరు నియోజకవర్గంలో రూ.1500 ..10లో

పశ్చిమలో పోస్టల్ ఓటింగ్ ప్రారంభం



ఆచంట నియోజకవర్గంలో పంపిణీ చేసిన వెండి గిన్నె

- తొలిరోజు వినియోగించుకున్న 7,540 మంది ఉద్యోగులు
- పెద్ద ఎత్తున తాయిలాల పంపిణీ
- ఫెసిలిటేషన్ సెంటర్లను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి సుమిత్‌కుమార్
- నేడూ కొనసాగనున్న ప్రక్రియ

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలో ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ సోమవారం ప్రారంభమైంది. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సాగిన ఈ ప్రక్రియ ప్రశాంతంగా జరిగింది. తొలిరోజు సుమారు 7,540 మంది ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ మంగళవారం కూడా కొనసాగునుంది. అయితే ఈ రెండు రోజుల్లో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోలేని ఉద్యోగులకు ఈ నెల 11వ తేదీ వరకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. సార్వత్రిక ఎన్నికల సాధారణ పోలింగ్ ప్రక్రియ ఈ నెల 13న ప్రారంభం కానుంది. ఇప్పటికే వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు తమ ప్రచారాలను హోరెత్తిస్తున్నారు. జిల్లా అధికార యంత్రాంగం కూడా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లూ పూర్తి చేశారు. దీనిలో భాగంగా ఈ నెల 3, 4, 5 తేదీల్లో 85 ఏళ్ల దాటిన వృద్ధులు, వికలాంగుల ..10లో



ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో ఇండియా వేదిక అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ సిపిఎం ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తోంది. దీనిలో భాగంగా సోమవారం తాడేపల్లిగూడెంలో నిర్వహించిన భారీ ప్రదర్శన

..12లో

పకడ్బందీగా ఇవిఎంల కమిషనింగ్

జిల్లా ఎన్నికల అధికారి ప్రసన్న వెంకటేష్

ప్రజాశక్తి - ఏలూరు



చింతలపూడిలో పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల కమిషనింగ్ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కోటదిబ్బలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏలూరు నియోజకవర్గానికి సంబంధించిన 213 పోలింగ్ కేంద్రాల ఇవిఎంల స్ట్రాంగ్‌రూమ్‌లో నిర్వహిస్తున్న ఇవిఎంల కమిషనింగ్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. బ్యాలెట్ యూనిట్‌పై బ్యాలెట్ షీట్‌ను సిద్ధం చేయడానికి సీరియల్ నెంబర్లు, అభ్యర్థుల పేర్లు, వారికి కేటాయించిన చిహ్నాల ఏర్పాటు ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని ఆదేశించారు. ఇవిఎంల కమిషనింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో మాక్‌పోల్ నిర్వహించి వాటి పనితీరును పరిశీలించాలన్నారు. సెక్టార్ ఆఫీసర్లు తమ విధి నిర్వహణలో ఎటువంటి తప్పిదాలకు తావులేకుండా అత్యంత బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. శిక్షణా కార్యక్రమంలో వారికిచ్చిన సూచనలను కచ్చితంగా పాటించాలన్నారు. ఏమైనా అనుమానాలుంటే ..10లో

వాణిజ్య కేంద్రం.. సమస్యల గూడెం

మధ్యపేజీల్లో..

పెన్షన్ కోసం బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు

3లో..


18 నుంచి చినవెంకన్న కల్యాణోత్సవాలు

12లో..

రాజ్యాంగ పరిరక్షణకు 'ఇండియా'ను గెలిపించాలి

రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ శోభనాద్రీశ్వరరావు

ప్రజాశక్తి - నరసాపురం



అభివాదం చేస్తున్న నేతలు

బిజెపి, దానికి మద్దతిస్తున్న పొత్తు, తొత్తు పార్టీలను ఓడించాలని, ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు అన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం పేరిట భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని అల్లూరి సత్యనారాయణరాజు సాంస్కృతిక కేంద్రంలో రాష్ట్ర కోకన్వీనర్ కె.విజయరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సదస్సులో వేదిక కన్వీనర్, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న ఏఒక్క హామీనీ బిజెపి ప్రభుత్వం నెరవేర్చలేదన్నారు. బిజెపి హయాంలో నిరుద్యోగం, పేదరికం పెరిగాయన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు ప్రత్యేక నిధులు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఆంధ్ర జీవనాడీ పోలవరం ప్రాజెక్టును కేంద్రం అటకెక్కించిందన్నారు. పార్లమెంట్ సాక్షిగా విశాఖ ఉక్కును అమేస్తున్నామని చెప్పారని గుర్తు చేశారు. రాష్ట్రంలో టిడిపి, జనసేన, ..10లో

Format C-1

Declaration about criminal cases(As per judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP(Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: **Kanumuru Raghu Rama Krishna Raju**
S/o. KVS Suryanarayana Raju,D.No.4-50/2, Block -4, Ai Bhimavaram,Akividu Mandal, West Godavari Dist.Andhra Pradesh

Name of political party : **Telugu Desam Party**

Name of Election : ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY-2024

Name of constituency : No.60 UNDI Assembly Constituency

I Kanumuru Raghu Rama Krishna Raju, a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of cases(s)	Section(s) of Acts concerned and brief description of offences(s)
1	NOT APPLICABLE	FIR NO.707/2022 DATED 04/07/2022 BEFORE CYBERABAD P.S. TELANGANA	CRIMINAL PETITION FILED BEFORE HIGH COURT OF TELANGANA SEEKING QUASHING OF FIR WAS DISMISSED BY ORDER DT: 08-07-2022 THE SAID ORDER WAS APPEALED BEFORE THE SUPREME COURT BY WAY OF SLP (CRL) NO. 6545/2022. BY INTERIM ORDER DT: 22-08-22, SUPREME COURT DIRECTED THAT NO COERCIVE ACTION SHALL BE TAKEN IN CONNECTION WITH THE FIR. THE SLP IS CURRENTLY PENDING.	365, 332, 384, 323, 324, 342, 504, 506, 294 (B), R/W 34, 109 IPC ALLEGED VOLUNTARILY CAUSING HURT, WRONGFUL CONFINEMENT, CRIMINAL INTIMIDATION, EXTORTION AND KIDNAPPING WITH INTENT TO WRONGFULLY CONFINE A PERSON
2	NOT APPLICABLE	FIR NO.126/2022 DATED03/07/2022 BEFORE KALLA P.S. ANDHRA PRADESH	NO SUMMONS ISSUED TILL DATE	143, 120B, 188IPC, R/W 149 OF IPC ALLEGED UNLAWFUL ASSEMBLY AND CRIMINAL CONSPIRACY
3	NOT APPLICABLE	FIR NO.125/2022 DATED 03/07/2022 BEFORE PENUMANTRA P.S. ANDHRA PRADESH	HIGH COURT STAY PENDING VIDE CRLP NO.1427/2023	143, 147, 148, 153A, 341, 506, 435 R/W 511, 109 R/W, 149 IPC ALLEGED RIOTING CRIMINAL INTIMIDATION, WRONGFUL RESTRAINT BY WAY OF ABETMENT AND UNLAWFUL ASSEMBLY
4	CC NO 13861/2022 XI MM MANORANJAN COMPLEX, TSPSC BUILDING, HYDERABAD	NOT APPLICABLE	NOT APPLICABLE	SEC 200 OF CR.P.C. R.W 138 AND 142 OF NI ACT AND 420 OF IPC AS AUTHORIZED SIGNATORY OF CHEQUE ISSUED BY IND BARATH POWER INFRA LIMITED ON ACCOUNT OF IND BARATH POWER (MADRAS) LIMITED IN WHICH MR. K RAGHU RAMA KRISHNA RAJU WAS A DIRECTOR
5	CC NO 9639/2022 XI MM MANORANJAN COMPLEX, TSPSC BUILDING, HYDERABAD	NOT APPLICABLE	NOT APPLICABLE	SEC 200 OF CRPC R.W. 138 AND 142 OF NI ACT AND 420 OF IPC AS AUTHORIZED SIGNATORY OF CHEQUE ISSUED BY IND BARATH ENERGY (UTKAL) LIMITED IN WHICH MR.K.RAGHURAMA KRISHNA RAJU WAS A DIRECTOR . PRESENTLY A-1 I.E. IND-BARATH ENERGY (UTKAL) LIMITED HAS BEEN ACQUIRED BY JSW ENERGY LIMITED PURSUANT TO THE RESOLUTION PLAN SUBMITTED UNDER IBC CODE 2016 AND APPROVED BY NCLT, HYDERABAD
6	CR NO.34/2022 47TH COURT, ADDL. CMM, ESPLANADE, MUMBAI	FIR NO.0040 DATED 27.01.2022 WITH ECONOMIC OFFENCE WING, GOREGAON POLICE STATION, THANE, MUMBAI	CRL.WP NO.2197/2022 WAS FILED BEFORE HIGH COURT OF BOMBAY FOR QUASHING OF THE FIR. BY INTERIM ORDER DT: 04.07.2022, THE HON'BLE COURT ACCEPTED THE STAND OF APP TO NOT ARREST IF PETITIONER APPEARS PURSUANT TO THE SUMMONS.	406, 409, 420 & 34 OF IPC 1860 ALLEGED NON-PAYMENT OF AGREEMENT AMOUNT OF RS.25 CRORES BY COMPANIES, IND BARATH POWER GENCOM LIMITED AND IND BARATH THERMAL POWER LIMITED, OF WHICH MR.RAGHURAMA KRISHNA RAJU WAS A DIRECTOR
7	NOT APPLICABLE	FIR NO.18/2022 DATED 13.01.2022 BEFORE CHINTALAPUDI P.S, ANDHRA PRADESH	CRLP NO.641/2022 FILED BEFORE HIGH COURT OF ANDHRA PRADESH SEEKING QUASHING OF FIR. BY INTERIM ORDER DT:14.12.2022, THE COURT DIRECTED STAY OF ALL FURTHER PROCEEDINGS PURSUANT TO REGISTRATION OF FIR.	153A, 500IPC, 3(1) (U) OF SCS STS (POA) ACT ON COMPLAINT ALLEGING THAT INTERVIEW GIVEN BY MR.K.RAGHURAMA KRISHNA RAJU IN ABN NEWS CHANNEL IS PROMOTING ENMITY AND ILL WILL BETWEEN TWO RELIGIONS, FIR REGISTERED FOR OFFENCE OF DEFAMATION AND PROMOTING ENMITY UNDER IPC AND SC ST POA ACT
8	NOT APPLICABLE	FIR NO.12/2021 DATED 14.05.2021 BEFORE C.I.D 2 P.S, MANGALAGIRI,ANDHRA PRADESH	CRIMINAL APPEAL NO.515 OF 2021 (ARISING OUT OF SLP (CRIMINAL) NO. 3785 OF 2021) FILED BEFORE HOM'BLE SUPREME COURT OF INDIA FOR SEEKING QUASHING OF FIR. BY ORDER DATED 21.05.2021 GRANTED BAIL BY WAY OF ENLARGEMENT.	124A, 153A, 505 R/W 120B IPC ALLEGED PUBLIC MISCHIEF, SEDITION, PROMOTING ENMITY BETWEEN GROUPS ON GROUNDS OF RELIGION AND CRIMINAL CONSPIRACY; ON THE BASIS OF SPEECH ON NEWS CHANNELS.
9	NOT APPLICABLE	RCBD1/2021/E/002 DATED 24.3.2021 BEFORE CBI, BSFB, NEW DELHI	CRL OP NO. 28726/2023 WAS FILED BEFORE HON'BLE HIGH COURT OF MADRAS SEEKING QUASHING OF THE FIR	120-B READ WITH 420, 467, 468, 471 OF IPC 1860 13(2) READ WITH 13(1) (D) OF PC ACT 1988 ALLEGED CRIMINAL CONSPIRACY, CHEATING, FORGERY OF VALUABLE SECURITY, FORGERY FOR THE PURPOSE OF CHEATING, USING FORGED DOCUMENTS AS GENUINE AND CRIMINAL MISCONDUCT BY PUBLIC SERVANT.
10	NOT APPLICABLE	FIR NO.32/2021 DATED 25.02.2021 BEFORE BEFORE BHIMAVARAM 2 TOWN P.S. ANDHRA PRADESH	CRLP NO 1580/2021 FILED BEFORE HIGH COURT OF ANDHRA PRADESH SEEKING QUASHING OF FIR. BY INTERIM ORDER DATED 18.03.2021 THE COURT GRANTED INTERIM DIRECTION TO NOT TO TAKE ANY COERCIVE STEPS AGAINST PETITIONER.	420, 506 R/W 34 IPC & SEC 3(1)(R), 3(1) (S) AND 3 (2)(VA) OF SCS & STS (POA) AMENDMENT ACT 2015, ALLEGED CHEATING AND CRIMINAL INTIMIDATION AGAINST PERSON BELONGING TO SCHEDULED CASTE
11	NOT APPLICABLE	FIR NO.76/2021 DATED 25.02.2021 BEFORE PODURU P.S, ANDHRA PRADESH	CRLP NO 1578/2021 FILED BEFORE HIGH COURT OF ANDHRA PRADESH SEEKING QUASHING OF FIR. BY INTERIM ORDER DATED 18.03.2021 THE COURT GRANTED INTERIM DIRECTION TO NOT TO TAKE ANY COERCIVE STEPS AGAINST PETITIONER.	153 (A) IPC ALLEGED PROMOTING ENMITY BETWEEN DIFFERENT GROUPS ON RELIGION AND CASTE.
12	NOT APPLICABLE	FIR NO.69/2021 DATED 25.02.2021 BEFORE ACHANTA P.S., ANDHRA PRADESH	HIGH COURT STAY PENDING VIDE CRLP NO.1581/2023	153 (A) IPC ALLEGED PROMOTING ENMITY BETWEEN GROUPS ON GROUNDS OF RELIGION; BY SPEECH ON NEWS CHANNELS

మిగతా 3లో...

వడదెబ్బ నివారణపై అవగాహన

అసిస్టెంట్ మలేరియా అధికారి జె.గోవిందరావు

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

ఆయా కాలాలలో ప్రకృతి తన ధర్మాన్ని పాటిస్తుందని, కానీ ప్రకృతి నుంచి వచ్చే దుష్పరిణామాలు తప్పించుకోవడానికి మనం మార్గాలను వెతుక్కోవాలని అసిస్టెంట్ మలేరియా అధికారి జె.గోవిందరావు సూచించారు. స్థానిక ఏలూరు గన్ బజార్ లక్ష్మివారపు పేటలో ప్రజలకు వడదెబ్బ, జ్వరాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఎండాకాలంలో అధిక వేడి వల్ల వడదెబ్బ, వాంతులు, విరోచనాలు, జ్వరాలు సంభవించే అవకాశం ఉందన్నారు. వడదెబ్బ బారిన పడకుండా ఓఆర్ఎస్ ద్రావణం దివ్య ఔషదంగా పనిచేస్తుందని, అధిక వేడి వల్ల శరీరంలో ఉండే నీరు చెమట రూపంలో బయటకు పోవడం వల్ల శరీరంలో అనేక లవణాలు కోల్పోయే అవకాశం ఉంది కాబట్టి ప్రజలు ఓఆర్ఎస్ ప్యాకెట్లు విరివిగా వాడాలని సూచించారు. అలాగే వడదెబ్బ నివారణ నిమిత్తం లేత రంగు కాటన్ దుస్తులు ధరించాలన్నారు. అనం తరం అక్కడ ఉన్న ప్రతి ఒక్కరికీ ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేసి, అది వాడే విధానాన్ని సోదాహరణగా చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ మేక శ్రీనివాసరావు, ఆరోగ్య కార్యకర్త రోజా, ఆశా కార్యకర్తలు లుధియా పాల్గొన్నారు.



ఓఆర్ఎస్‌లు అందజేస్తున్న గోవిందరావు

పెన్షన్ కోసం బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

2024 సార్వత్రిక ఎన్నికల పుణ్యమా అంటూ రోడ్ల పాలవుతూ, బ్యాంకుల చుట్టూ పెన్షన్‌దారులు ప్రదక్షణలు చేస్తున్నారు. ఇప్పటి వరకూ ఈ పెన్షన్‌ను ప్రభుత్వం వాలంటీర్ల ద్వారా అందజేసేది. కానీ 2024 సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఈ వాలంటీర్లను పెన్షన్ పంపిణీకి దూరంగా ఉంచాలని ఎన్నికల సంఘం సూచనలు చేసింది. ఈ సూచనల మేరకు ఏప్రిల్ నెలలో పెన్షన్‌దారులు తమ పెన్షన్‌ను సచివాలయానికి వచ్చి తీసుకోవాలని ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విధంగా చేయడం వల్ల వృద్ధులు సచివాలయాలకు వచ్చి, ప్రస్తుతం ఉన్న ఎండలో తిరిగి, ప్రయాణంలో ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కూడా ఉన్నాయి. అదేవిధంగా మే నెల పెన్షన్‌దారులకు నేరుగా బ్యాంకు ఖాతాలలో జమ చేస్తామని తెలియజేశారు. ఈవిధంగా బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ చేయడం వల్ల వృద్ధులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. మార్లగూడెం గ్రామానికి చెందిన బిరుదుగడ్ల సరోజినీ అనే వృద్ధురాలు తనకు బ్యాంకులో జమైన సొమ్ము కోసం సోమవారం బ్యాంకు ముందు పడిగాపులు కాస్తుంది. ఏంటమ్మా ఇక్కడ ఉన్నావ్ ఎందుకు అని ప్రజాశక్తి అడగగా పెన్షన్ డబ్బులు కోసం వచ్చానని కన్నీరుమున్నీరుగా మాట్లాడింది. మార్లగూడెం నుంచి బుట్టాయగూడెం బరోడా బ్యాంకుకు 5 రోజుల నుంచి తిరుగుతున్నా ఇప్పటి వరకూ డబ్బులు రాలేదని కన్నీటి పర్యంతం అయ్యింది. 45 నుంచి 46 డిగ్రీల ఎండలో వృద్ధులు పెన్షన్ కోసం తిరగడం వల్ల చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారు.



బ్యాంక్ వద్ద ఎదురుచూపులు

'టిడిపితోనే అభివృద్ధి సాధ్యం'

ప్రజాశక్తి - టి.నరసాపురం

టిడిపి కూటమితోనే అభివృద్ధి సాధ్యమని మాజీ జెడ్‌పిటిసి సభ్యులు నల్లూరి వెంకట చలపతి రావు అన్నారు. మండలంలోని రాజుపోతేపల్లి గ్రామంలో ఇంటింటా తిరిగి సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టిడిపి ఏలూరు పార్లమెంటు అభ్యర్థి పుట్టా మహేష్ కుమార్ ఎన్నికల గుర్తు సైకిల్, పోలవరం నియోజకవర్గం కూటమి అభ్యర్థి చిర్రి బాలరాజు ఎన్నికల గుర్తు గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

50 కుటుంబాలకు కూరగాయల పంపిణీ

ప్రజాశక్తి - టి.నరసాపురం

మండలంలోని కృష్ణాపురంలో భుక్యా గోపయ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు భూక్యా వేణుగోపాల్ ఆధ్వర్యంలో మెట్టగూడెం గ్రామానికి చెందిన జోనుబోయిన శ్రీను కుమార్తె బిందు పుట్టినరోజు సందర్భంగా కృష్ణాపురం గ్రామంలో 50 కుటుంబాలకు కూరగాయలు పంపిణీ చేశారు. మాజీ ఎంపిటిసి భూక్యా వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచి జరబాల పూర్ణయ్య చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ సేవా దృక్పథంతో తోటి వారికి సాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూక్యా సత్యం, పాలబోయిన రామకృష్ణ, భూక్యా రాములు పాల్గొన్నారు.

'వైసిపితోనే పేదలకు మేలు'

ప్రజాశక్తి - టి.నరసాపురం

వైసిపి ప్రభుత్వంతోనే పేదలకు మేలు జరుగుతుందని జెడ్‌పిటిసి సభ్యులు సామంతపూడి బాల సూర్యనారాయణరాజు అన్నారు. మండలంలోని రాజుపోతేపల్లి గ్రామపంచాయతీలో ఇంటింటా తిరిగి వైసిపి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరిస్తూ సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలంటీర్ వ్యవస్థ ద్వారా పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు అందించిన ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి పోలవరం నియోజకవర్గ అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి, ఏలూరు పార్లమెంటు వైసిపి అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ యాదవ్‌లకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచి బొంతు రమాదేవి అంజిబాబు, జిల్లా యూత్ సెక్రెటరీ కొల్లి పురుషోత్తం చౌదరి, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

2 తరువాయి...

నేరాలు - ఘోరాలు

సారా పట్టివేత

ప్రజాశక్తి - చింతలపూడి

అక్రమంగా అమ్ముతున్న సారాని పట్టుకున్నట్లు ఇన్స్‌పెక్టర్ డిఎస్ఎస్‌వి ప్రసాద్ అన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎన్.సూర్యచంద్రరావు ఏలూరు వారి, ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ కె.రామకృష్ణ ఏలూరు వారి ఆదేశాల మేరకు చింతలపూడి స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ పరిధిలో మండలంలోని కంచనగూడెం, నాగిరెడ్డిగూడెం గ్రామాల్లో దాడులు జరిపారు. కంచనగూడెం గ్రామంలో పీకా వెంకట నాగరాజుపై కేసు నమోదు చేసి అతనికి చెందిన 500 లీటర్ల బెల్లపు ఊటను నేర స్థలమందు ధ్వంసం చేసి, 10 లీటర్ల నాటు సారాయిని సీజ్ చేశారు. నాగిరెడ్డి గూడెం గ్రామంలో 900 లీటర్ల బెల్లపు ఊటను నేరస్థలంలో ధ్వంసం చేసి 20 లీటర్ల నాటుసారాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో చింతలపూడి ఇన్స్‌పెక్టర్ డిఎస్-ఎస్‌వి ప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్ఐ ఆర్.మోహన్ రావు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

ఎంపిపి అడవి కృష్ణ

ప్రజాశక్తి - కైకలూరు

జాన్‌పేటలో జాతీయ రహదారి పక్కనే చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రయాణికుల, ప్రజల దాహార్తిని తీర్చడం అభినందనీయమని ఎంపిపి అడవి కృష్ణ తెలిపారు. అధిక వేడి వల్ల ఇబ్బంది పడుతున్న ప్రజలకు చలివేంద్రం ఉపసమనాన్నిస్తుందని అన్నారు. సోమవారం జాన్‌పేట యూత్ అసోసియేషన్ ద్వారా చలివేంద్రం ఏర్పాటు చేసి, ఉచిత మజ్జిగ, చల్లని మంచినీటిని అందించారు. ఈ సందర్భంగా వేసవి ముగిసే వరకు ప్రతి రోజు జాన్ పేట యూత్ అసోసియేషన్ ద్వారా మజ్జిగ, మంచినీరు అందిస్తామని యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుదీర్ రాయినుతల పేర్కొన్నారు. ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు దూలం ఫణి శ్యాం, ఆటపాక ఉప సర్పంచి భావిశెట్టి నాగేశ్వరరావు, జాన్‌పేట గ్రామ పెద్ద కుమ్మరికుంట మదన్, అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం ప్రెసిడెంట్ విజయ్ వంగలపూడి, యూత్ అసోసియేషన్ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

13	NOT APPLICABLE	FIR NO.66/2021 DATED 25.02.2021 BEFORE PENUGONDA P.S. ANDHRA PRADESH	HIGH COURT STAY PENDING VIDE CRLP NO.1579/2023	153 (A) IPC ALLEGED PROMOTING ENMITY BETWEEN GROUPS ON GROUNDS OF RELIGION AND CASTE AND CAUSING BREACH TO THE TRANQUILITY OF THE PUBLIC IN THE SOCIETY
14	NOT APPLICABLE	FIR NO.50/2021 DATED 25.02.2021 BEFORE PENUMANTRA P.S. ANDHRA PRADESH	HIGH COURT STAY PENDING VIDE CRLP NO.1577/2021	153 (A) IPC ALLEGED PROMOTING ENMITY BETWEEN GROUPS ON GROUNDS OF RELIGIOUS GROUPS AND CASTES BY THIS WORDS
15	NOT APPLICABLE	FIR NO.38/2021 DATED 25.02.2021 BEFORE NARASAPURAM RURAL P.S. ANDHRA PRADESH	CRLP NO 1576/2021 FILED BEFORE HIGH COURT OF ANDHRA PRADESH SEEKING QUASHING OF FIR. BY INTERIM ORDER DATED 18.03.2021 THE COURT GRANTED INTERIM DIRECTION TO NOT TO TAKE ANY COERCIVE STEPS AGAINST PETITIONER.	153-A, 295-A, 298, 505(2) OF IPC & SEC 67 OF THE INFORMATION TECHNOLOGY ACT ALLEGED PROMOTING ENMITY BETWEEN GROUPS ON GROUNDS OF RELIGION AND ACTS TO OUTRAGE RELIGIOUS FEELINGS
16	NOT APPLICABLE	RCBD1/2020/E/0006 DATED 06.10.2020 BEFORE CBI, BSFB, NEW DELHI	CHALLENGING THE CRIMINAL PROCEEDINGS. WRIT PETITION WAS FILED AND AGAINST THE ORDER DATED 06.12.2021 PASSED BY HIGH COURT, SLP WAS PREFERED BY WAY OF INTERIM ORDER DT: 30.09.2022, HON'BLE SUPREME COURT DIRECTED CBI NOT TO PROCEED FURTHER IN THE MATTER FOR THE TIME BEING.	120-B & 420 OF IPC, 1860; 13(2) READ WITH 13(1) (D) OF PC ACT, 1988 ALLEGED CRIMINAL CONSPIRACY, CHEATING AND CRIMINAL MISCONDUCT BY UNKNOW PUBLIC SERVANTS.
17	NOT APPLICABLE	FIR NO.151/2020 DATED 29.08.2020 BEFORE PODURU P.S. ANDHRA PRADESH	CRLP NO 1873/2021 FILED BEFORE HIGH COURT OF ANDHRA PRADESH SEEKING QUASHING OF FIR. BY INTERIM ORDER DATED 24.03.2021 THE COURT GRANTED STAY OF ALL FURTHER INVESTIGATION.	U/S 500, 505(1) ipc & SEC 156 (3) CRPC ALLEGED DEFAMATION, PUBLIC MISCHIEF AND RIOTING
18	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE	190(1) CRPC FOR THE OFFENCE, PUNISHABLE UNDER SECTIONS 500 AND 505(1) IPC ALLEGED CORRUPTION, ALLEGATIONS LEVELLED AGAINST COMPLAINANT AND HIS SON AND ABUSING THE COMPLAINANT AND OTHER MEMBER(S) OF LEGISLATIVE ASSEMBLY OF TADEPALLIGUDEM, TANUKU, BHIMAVARAM AND NARASAPURAM AND TO PROMOTE ENMITY BETWEEN THE DIFFERENT CASTES AND SECTIONS OF PEOPLE
19	NOT APPLICABLE	RCBD1/2019/E/0003 DATED 29.04.2019 BEFORE CBI, BSFB, NEW DELHI	NOT APPLICABLE	420,406 & 120-B OF IPC 1860 ALLEGED CHEATING, CRIMINAL BREACH OF TRUST AND CRIMINAL CONSPIRACY

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum punishment Imposed
1	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE

Sd/- Kanumuru Raghu Rama Krishna Raju

No.60 Undi Assembly TDP Contesting Candidate

ఫైర్ స్టేషన్ కల నెరవేరేనా..?

హామీ నెరవేర్చాలని మండల ప్రజల వేడుకోలు



కొయ్యలగూడెంలో కాలి బూడిదైన ఇల్లు(ఫైల్ ఫోటో)

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఫైర్‌స్టేషన్ హామీ మళ్లీ వెలుగులోకి వచ్చింది. ఎన్నికలు సమీపిస్తున్నాయంటే మండలంలో హామీల వర్షంతో ప్రజాప్రతినిధులు ముంచెత్తుతున్నారు. నడి సెంటర్‌లో బహిరంగంగానే వారి పార్టీ అధినేతలతోనే అబద్ధపు హామీలతో ప్రజలను ఏ మారుస్తున్నారు. మండలానికి ఇస్తున్న హామీలు ఈరోజువి, లేకపోతే గత సార్వత్రిక ఎన్నికల ముందు ఇచ్చినవి కూడా కాదు. ప్రతి హామీనీ దాదాపుగా 20 సంవత్సరాలు నుంచి సాగదీస్తున్న పరిస్థితి.

ఇచ్చిన హామీని నెరవేర్చకపోవడంలో రాజకీయ కోణం కనబడుతుంది. వారు ఇచ్చిన పాత హామీలు వేల కోట్ల రూపాయలతో కట్టేవి కాకపోయినా పొరపాటున ఆ హామీలు నెరవేర్చినట్లయితే కొత్త హామీలు ప్రజల నుంచి పుట్టుకొస్తాయని నాన్చుడు ధోరణిలో నడుస్తున్నారీ రాజకీయ నాయకులు. హామీల విషయం గురించి ప్రతిపక్షాన్ని అడిగితే అది అధికారపక్ష లోపమని, మేము వస్తే ప్రజలకు స్వర్గం చూపిస్తామని మాటల సడేమియా నడిపిస్తున్నారు. ఇదే విషయం గురించి అధికార పక్షాన్ని కదిపితే ఉలుకు పలుకూ లేని దుస్థితి నెలకొంది. లేకపోతే ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నాము అది చాలు అన్న రీతిలో వుంటున్నాయి వారి మాటలు. పట్టు పట్టి సాధించే అంతటి శక్తివంతమైన నాయకులు లేరా అని అనుకుంటే, వారిని తలదన్నే అపర మేధావులు మండల కేంద్రంలో కొలువై ఉన్నారు.

గతంలో కొయ్యలగూడెం పోలీస్ స్టేషన్ ముందు విద్యుత్ ఘాతానికి గురైన కిల్లీ కొట్టు, చెప్పుల కొట్టు, హోటల్ కాలిపోవడంతో ఆ సందర్భనకు వచ్చిన అప్పటి ఎంఎల్ఎ చాలా భావోద్వేగానికి గురయ్యారు. వెంటనే అక్కడి స్థానిక నాయకులకు హుకుం జారీ చేశారు. వెంటనే ఈ నష్ట నివారణ చర్యలు చేపట్టి, ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా తక్షణమే మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్‌కు స్థలం చూడమని ఆదేశాలు జారీ చేశారు. అధికార యంత్రాంగంతో కలిసి అప్పటి ప్రజాప్రతినిధులు కొయ్యలగూడెం శివారు అంకలగూడెం దగ్గర ఒక స్థలాన్ని కనుగొన్నారు. రాజు చెప్పాడు, బానిస చేశాడు అన్న చందంగా స్థలాన్ని పరిశీలించారు. తరువాత గాలికి వదిలేశారు. ఇప్పుడు ఆ స్థలం కబ్జాలో ఉంది. ఏంటి ఈ అలసత్వం అంటే..? అధికార దాహమే ప్రధాన ఎజెండాగా పెట్టుకుని రాజకీయం చేస్తున్నట్లు కనిపిస్తుంది. రాష్ట్రంలో ఏ పార్టీ అయినా అధికారంలో ఉండొచ్చు కానీ గ్రామమైన, మండలమైన రాజకీయాలకి అతీతంగా చేసుకుంటేనే అభివృద్ధి సాధ్యమవుతుంది. తప్పు నీదంటే నీది అనుకుంటే, పిల్లి ఎలుకలకు న్యాయం చేసినట్టు ఉంటుంది. ఒకప్పుడు మంచి రాజకీయాలకు ఆలవాలుగా ఉన్న కొయ్యలగూడెం ఈరోజు నిసిగ్గు రాజకీయాలకు బలి అవుతున్న దృశ్యం కనపడుతుంది. మండలానికి ఏమి సాధించుకోవాలి అన్న కనీస అవగాహన కొరవడుతోంది. ఫైర్ స్టేషన్ ప్రధాన అంశంగా తీసుకుంటే 75 వేల పైబడి మండలంలో ఉన్న ప్రజానీకానికి మేలు చేసిన వారు అవుతారు. కొయ్యలగూడెం మండలంకు ఉన్న మరో ప్రాముఖ్యత ఏమిటి అంటే మండలంకు ఆనుకునే గ్రామాలు ఉంటాయి. ఫైర్ స్టేషన్ లాంటి వ్యవస్థ ఇక్కడ ఉంటే, చుట్టు పక్కల గ్రామాలకు సంఘటన జరిగిన 5 నిమిషాలలో ఘటనా స్థలానికి చేరుకుని సేవలు అందించవచ్చు. జంగారెడ్డిగూడెం నుంచి ఇక్కడకు వచ్చేసరికి, నష్టం పూర్తి స్థాయిలో జరిగిపోతుంది. ఆ నష్ట నివారణ మార్గం ఒక్కటే కొయ్యలగూడెంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయడం. పార్టీ జెండా ఎద్దైనా కావొచ్చు, అక్కడ పుట్టిన పౌరుడిగా మన గ్రామానికి, మండలానికి ఏమీ కావాలో తెలిసి ఉండాలి. అది సాధించుకునే దిశగా పార్టీలకు అతీతంగా కృషి చేయాలి. అప్పుడే గాంధీ కన్నా గ్రామ స్వరాజ్యం సాధ్యమవుతుంది. ప్రజలు కూడా ఇలాంటి అత్యవసర వ్యవస్థలు ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నారు.

1,97,852 మెట్రిక్ టన్నుల ధాన్యం నమోదు

జెసి లావణ్య వేణి

ప్రజాశక్తి - ఏలూరు



జిల్లాలో రబి పంట కాలం 2023-24కు సంబంధించి 2,40,000 మెట్రిక్ టన్నుల లక్ష్యానికి ఇప్పటి వరకు 1,97,852 మెట్రిక్ టన్నుల ధాన్యం విక్రయించుటకు రైతులు నమోదు చేసుకున్నారని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి తెలిపారు. అందులో భాగంగా ఇంతవరకు 1,79,530 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఆన్‌లైన్ ద్వారా కోనుగోలు చేసి అనుసంధానం చేయబడిన రైస్ మిల్లులకు రాండమ్ సెలెక్షన్ ద్వారా తరలించడం జరిగిందన్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి రూ.359.83 కోట్లకు ఇంతవరకు రూ.238.22 కోట్లు రైతుల వ్యక్తిగత ఖాతాకు జమ జేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా ముదినేపల్లి, పోలవరం మండలానికి ఖరీఫ్ సీజనులో మిగిలిపోయిన 172 మెట్రిక్ టన్నుల ధాన్యమును కూడా కోనుగోలు చేయటం జరిగిందన్నారు. ఎక్కడైన టెక్నికల్, గోనెసంచులు, వాహనములు గురించి ఎవరైనా ఇబ్బందులు ఎదుర్కొంటే త్వరితగతిన పరిష్కరిస్తున్నామన్నారు. కావున ఇంకా కొనుగోలు చేయవలసిన ధాన్యం పూర్తి మొత్తంలో ఎటువంటి ఇబ్బందిలేకుండా కొనుగోలు చేస్తామని తెలిపారు.

పిఒలు, ఎపిఒల శిక్షణ విజయవంతం చేయాలి

జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్

భీమవరం: ఈనెల 8, 9 తేదీల్లో నిర్వహించబోయే పిఒలు, ఎపిఒల శిక్షణా కార్యక్రమాలు విజయవంతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లాలోని ఏడు నియోజకవర్గాల ఆర్ఒలతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ విజయవంతం అయిందని, ఇదే స్ఫూర్తితో రెండవ రోజు కూడా విజయవంతం అయ్యేలా చూడాలని ఆర్ఒలకు సూచించారు. ఎన్నికల విధుల్లో ఉన్న ప్రతి అధికారి, సిబ్బంది తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్‌ను నూటికి నూరు శాతం సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోలింగ్ సామాగ్రి పంపిణీ, మాక్ పోలింగ్, పోలింగుపై ప్రతి ఒక్కరికీ పూర్తి అవగాహన కల్పించాలన్నారు. మాక్ పోలింగు నిర్వహించేటప్పుడు పోటీలో ఉన్న అభ్యర్థులు, వివిధ పార్టీల ప్రతినిధులకు వారికున్న సందేహాలను నివృత్తి చేయాలని, ఎన్నికల ప్రక్రియ శాంతియుతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ ప్రత్యేక దృష్టి పెట్టి సమర్ధవంతంగా పనిచేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు, సిపిఒ యం.మోహన రావు పాల్గొన్నారు.

కొవ్వలిలో టిడిపి అభ్యర్థుల ప్రచారం

ఏలూరు టౌన్ : దెందులూరు నియోజకవర్గంలో టిడిపికి రోజురోజుకీ ఆదరణ పెరిగి, పూర్తిస్థాయిలో పార్టీ బలోపేతం అవుతుంది. మండలంలోని కొవ్వలి గ్రామంలో టిడిపి ఎంపీ అభ్యర్థి పూట్టా మహేష్ యాదవ్, టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో గ్రామస్తులు వారికి బ్రహ్మరథం పట్టారు. గజమాలతో, బ్యాండు సన్నాయిలతో భారీ ఊరేగింపుగా స్వాగతం పలికి పూల వర్షం కురిపించారు. కొవ్వలిలో వైసిపి సీనియర్ నేత కొవ్వలి సహకార సంఘం బ్యాంక్ మాజీ అధ్యక్షుడు ఆత్కూరి సునీల్ రాజా రాజీనామా చేసి టిడిపిలో చేరారు. ఆయనతోపాటు ఆయన సతీమణి కొవ్వలి గ్రామ ఎంపిటిసి వైసిపికి చెందిన ఆత్కూరి లక్ష్మీ సరోజిని టిడిపిలో చేరారు. వీరితోపాటు జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు, రాష్ట్ర మాజీ గొర్రెల మేకల పెంపకం దారుల కేంద్ర కమిటీ సభ్యులు నెరుసు వెంకటసుబ్బయ్య యాదవ్ నివాసంలో ఎంపీ అభ్యర్థి పుట్ట మహేష్ యాదవ్ సమక్షంలో యాదవ సంఘం ముఖ్యనేత నెరుసు వెంకటసుబ్బయ్య యాదవ్‌తో పాటు కొవ్వలి గ్రామ మాజీ ఉప సర్పంచి మాగంటి వెంకటేశ్వరరావుతోటు 200 మంది టిడిపిలో చేరారు.

సునీల్‌పై దాడి హేయమైన చర్య

జంగారెడ్డిగూడెం టౌన్ : కారుమూరి సునిల్‌పై దాడి చేయడం అత్యంత హేయమైన చర్య అని వైసిపి నాయకులు జెట్టి గురునాథరావు అన్నారు. ఈనెల 5వ తేదీన వైసిపి ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి కారుమూరి సునిల్ కుమార్‌పై రంగాపురంలో జరిగిన దాడికి నిరసనగా జంగారెడ్డిగూడెంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గురునాథరావు మాట్లాడుతూ టిడిపి కార్యకర్తలు, నాయకులు గుండాల్లా దాడి చేయడం అత్యంత దారుణమని, సునీల్ కుమార్ గెలుపుని ఓర్వలేని టిడిపి నాయకుల ఓటమి భాయమని అన్నారు. వైసిపి కార్యకర్తలు ఎదురుదాడికి దిగితే సరైన సమాధానం చెప్పగలమని, కానీ తమ నాయకులు సమన్వయం పాటిస్తున్నారని, ఇకనైనా ఇటువంటి దౌర్జన్యకాండ ఆపాలని దాడిని ఖండించారు. వైసిపి కార్యకర్తలకు ఏది జరిగినా అంతా సమన్వయం పాటించి, ప్రచార కార్యక్రమంలో తమ వంతు పాత్ర నిర్వహించి, ఎంపీ అభ్యర్థి, ఎంఎల్ఎ అభ్యర్థులను గెలిపించుకోవడానికి కృషి చేయాలని కోరారు. ఓటమి అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు ఎంత రెచ్చగొట్టే ప్రయత్నాలు చేసినా తమ కార్యకర్తలు ఓపికతో, సమన్వయం పాటించి, అభ్యర్థులను గెలిపించుకోవాలని తెలిపారు.



మహారాజ్‌కు నివాళులర్పిస్తున్న అసోసియేషన్ సభ్యులు

అట్టడుగు వర్గాల అభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు

సాహూ మహారాజ్ 102వ వర్ధంతి

ప్రజాశక్తి - మండవల్లి

స్వాతంత్రం రాకముందే అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించిన సామాజిక విప్లవకారుడు చత్రపతి సాహూ మహారాజ్ అని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక సభ్యులు, అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్ఎస్.భాస్కరరావు, కె.శాంతరాజు అన్నారు. స్థానిక ప్రధాన సెంటర్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సాహూ మహారాజ్ 102వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల, మతాలకు అతీతంగా స్వాతంత్రం రాకముందే 50 శాతం రిజర్వేషన్లను కల్పించిన వ్యక్తి అని కొనియాడారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరికీ ఉచిత విద్యను అందించి, ప్రగతిశీల విధానాలను ప్రవేశపెట్టి అమలు జరిపిన మహెూన్నత వ్యక్తి సాహూ మహారాజు అని కొనియాడారు. సాహూ మహారాజ్ అత్యంత శక్తివంతమైన రాజైనప్పటికీ విలాసవంతమైన జీవితాన్ని గడపకుండా పేదవాడిలా జీవితాన్ని గడిపారన్నారు. బ్రాహ్మణ భావాజాల సిద్ధాంత పెత్తనం నుంచి బహుజనులను విముక్తి చేయడానికి సాయిధంతికంగా, పాలనాపరంగా కృషి చేశారన్నారు. నేటి యువత మేలుకొని సమాజ చైతన్యానికి, ముఖ్యంగా దళితుల, బహుజనుల, మైనార్టీ కులాల వారికోసం పాటుపడిన మహనీయుల గురించి తెలుసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి కొండపల్లి రవి, గాలి నాగయ్య పాల్గొన్నారు.

కూటమి విజయం ఖాయం

కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు

మొగల్తూరు: ఎన్నికల్లో కూటమి విజయం సాధించడం ఖాయమని రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు అన్నారు. సోమవారం మొగల్తూరు పంచాయతీ కోట వద్ద నుంచి టిడిపి నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జనసేన అభ్యర్థి బొమ్మిడి న్యాయకర్, ఎంపీ అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాస్ వర్మను ఆదరించాలని ఆయన కోరారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా టిడిపి, జనసేన కూటమి పని చేస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రతి ఇంటికీ వెళ్లి ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు అందించి వివరించారు. ఈ ప్రచారంలో నాయకులు పొత్తూరి రామరాజు, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి మౌలాలి ఖాన్, గుబ్బల నాగరాజు, మామిడిశెట్టి సత్యనారాయణ, పంపన భగవాన్, వెలిది పుల్లారావు, రాంబాబు పాల్గొన్నారు.

ప్రజాసేవ చేయడానికే వచ్చా

జాతీయ చేతివృత్తుల ఐక్య వేదిక అభ్యర్థి అల్లాడ సూర్య భాస్కర్‌రావు

ఆచంట: 'నేను మీ వాడినని, ప్రజాసేవ చేయడానికి వచ్చానని, ఆదరించండి' అంటూ జాతీయ చేతి వత్తుల ఐక్య వేదిక అభ్యర్థి అల్లాడ సూర్య భాస్కర్‌రావు సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆచంట మండలం శేషమ్మచెరువు, వేమవరంలో ఆయన ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు.

వైసిపిలో చేరికలు

ప్రజాశక్తి – ఆచంట

మండలంలోని ఆచంట, పెద్దపేట, వల్లూరు, గాంధీనగర్, మాదాసు వారిపాలెం, ఆచంట వేమవరం, చింతపర్తివారిపాలెం గ్రామాలకు చెందిన మాదిగ సామాజిక తరగతి నుంచి సుమారు 70 మంది టిడిపి నుంచి వైసిపిలో చేరారు. వీరికి తూర్పుపాలెం క్యాంపు కార్యాలయంలో ఆచంట ఎంఎల్ఎ అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సొసైటీ డైరెక్టర్ గంగోలు శ్రీనివాసు, దిద్దే శీను, నియోజకవర్గ యూత్ కన్వీనర్ కొడమంచిలి రాజు, కండవల్లి శ్రీను, బాలం రాజేంద్ర, ఖండవల్లి మహేష్, చదలవాడ ఆనంద్, పూసపాటి కృష్ణ, కొండేటి జోగేంద్ర పాల్గొన్నారు.

జనసేన, టిడిపిలో చేరికలు

ప్రజాశక్తి – భీమవరం రూరల్

మండలంలోని వైసిపికి చెందిన సర్పంచులు జనసేన, టిడిపి కండువా కప్పుకున్నారు. వారి బృందంతో భీమవరం ఉమ్మడి పార్టీలో పార్టీ కండువాను కప్పి జనసేన, టిడిపి తీర్థం తీసుకుని వైసిపికి షాక్ ఇచ్చారు. దెయ్యాలతిప్ప సర్పంచి తిరుమాని శ్రీను వారి బృందం 50 మందితో కలిసి టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, నాగిడి తాతాజీ, బీమాల శ్రీరామ్మూర్తి ఆధ్వర్యంలో భీమవరం ఎంఎల్ఎ అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు సమక్షంలో టిడిపిలోకి చేరారు. అదే విధంగా లోసరి సర్పంచి శివాజీ వారి బృందం 50 మందితో జనసేనలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అంజిబాబు మాట్లాడుతూ మంచిరోజులు దగ్గర పడుతున్నాయన్నారు. రానున్న ఎన్నికల్లో ఇటు భీమవరంలోనూ అటు రాష్ట్రంలోను కూటమి విజయం సాధించడం తథ్యమని అంజిబాబు అన్నారు.

టిడిపి గెలుపు ఖాయం

టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి ఆరిమిల్లి రాధాకృష్ణ

ప్రజాశక్తి - తణుకురూరల్

అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి గెలుపు తథ్యమని టిడిపి తణుకు ఎంఎల్ఎ అభ్యర్థి ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎర్రనీలిగుంట, వరిఘేడు, దువ్వ గ్రామాల్లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరిమిల్లి మాట్లాడుతూ టిడిపి గెలుపునకు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున కనిపిస్తున్న ప్రజా స్పందనే దీనికి నిదర్శనమన్నారు. గ్రామాల్లోని వీధుల్లో పర్యటిస్తూ టిడిపి, జనసేన, బిజెపి కూటమికి ఓటు వేయాలని అభ్యర్థించారు. తణుకు మండలంలోని వివిధ గ్రామాల్లో రోడ్లు, డ్రెయినేజీ వ్యవస్థను గతంలో తాను ఎంఎల్ఎగా ఉన్నప్పుడు అభివృద్ధి చేశానని స్థానికులు గుర్తుచేసుకుంటున్నారని తెలిపారు. ఐదేళ్ల వైసిపి పాలనలో తామంతా విసుగుపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. వారి సమస్యలు తెలుసుకుని కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు.


ప్రచారం చేస్తున్న ఆరిమిల్లి రాధాకృష్ణ

తణుకు గడ్డపై రాధాకృష్ణ విజయం ఖాయమని రాధాకృష్ణ సతీమణి ఆరిమిల్లి కృష్ణతులసి తెలిపారు. సోమవారం ఇరగవరం మండలం రేలంగి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో మార్పు స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఇంటింటికీ వెళ్లి వైసిపి దుర్మార్గ పాలన పట్ల అవగాహన కల్పించారు. ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా ప్రచారం

ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఎంఎల్ఎ అభ్యర్థి శివరామరాజు

ప్రజాశక్తి - కాళ్ల

నియోజకవర్గంలో గెలుపే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం చేస్తున్నానని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఉండి ఎంఎల్ఎ అభ్యర్థి వేటుకూరి వెంకట శివరామరాజు అన్నారు. మండలంలోని కాళ్ల, కోలనపల్లి, దొడ్డనపూడి, కాళ్లకూరు, జువ్వలపాలెం, ఏలూరుపాడు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం సోమవారం నిర్వహించారు. ఆయనకు అడుగడుగునా ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శివరామరాజు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎంఎల్ఎగా గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులు, శివ ట్రస్ట్ సేవలు తాను గెలుపొందడానికి దోహదపడతాయన్నారు. నియోజకవర్గంలోనే ఉంటూ ఉండి అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. రైతులకు బిడ్డగా, మహిళలకు అన్నగా ఉంటానని తెలిపారు. మరోసారి తనను ఉండి నియోజకవర్గం నుంచి గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో కలవపూడి సర్పంచి గేదెల జాన్, కాళ్ల సర్పంచి బందా విజయ పండు, మంతెన శ్రీరామరాజు, కొప్పినీడి గణపతి, వేగేశ్న కాశీ రాజు, చందు, వేగేశ్న బాలగణపతి వర్మ, వంజరపు దాలినాయుడు, బండారు రాధాకృష్ణ పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న శివ

కుటుంబ సమేతంగా..

రఘురామకృష్ణంరాజు భార్య, పిల్లల ప్రచారం

ప్రజాశక్తి - ఆకివీడు

టిడిపి అభ్యర్థి రామకృష్ణంరాజు తరపున ఆయన కుటుంబ సభ్యులు మొత్తం ప్రచారంలో దిగారు. భార్య రమాదేవి, కుమార్తె ఇందిరా ప్రియదర్శిని, తనయుడు భరత్ ప్రచారంలో పాల్గొన్నారు. రఘు రామకృష్ణంరాజు మండలాల్లో రెండు రోజులు మాత్రమే ప్రచారం సాగించగా ఆయన తనయుడు భారత్ మాత్రం పూర్తిస్థాయిలో సమయాన్ని ఇక్కడే కేటాయించారు. అయితే భార్య, కుమార్తె ప్రచారానికి మూడు రోజులు తమ సమయాన్ని కేటాయించారు. మొత్తం మీద ఆకివీడు మండలం అయిభీమవరం గ్రామస్తుడైన రఘు రామకృష్ణంరాజు కుటుంబ సభ్యులు మండలానికి ఎక్కువ ప్రాధాన్యతనిచ్చారని చెప్పాలి. అయితే రఘు రామకృష్ణంరాజు మాత్రం ఇక్కడ కంటే మిగిలిన మండలాల్లో ఎక్కువ సమయం కేటాయించారని చెప్పొచ్చు.


ఆకివీడు : ప్రచారం చేస్తున్న రఘురామకృష్ణంరాజు తనయుడు

ఉండి : దగాకోరు జగన్‌కు స్వస్తి పలకాలని టిడిపి ఉండి అభ్యర్థి కనుమూరి రఘు రామకృష్ణంరాజు, టిడిపి జిల్లా అధ్యక్షులు, ఉండి ఎంఎల్ఎ మంతెన రామరాజు అన్నారు. సోమవారం సాయంత్రం మండలంలోని పాందువ్వ, కంఢ్రిగ, ఉనుదుర్రు గ్రామాల్లో మండల అధ్యక్షులు కరిమెరక నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారాన్ని ఉద్దేశించి వారు మాట్లాడారు. టిడిపి అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని, ప్రతి ఒక్కరికీ నేటి కంటే అధికంగా లబ్ధి చేకూరుతుందని తెలిపారు. యువతకు ఏటా రెండు లక్షల ఉద్యోగాలు ఇచ్చేందుకు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఉండి నియోజకవర్గంలో 50 వేల ఓట్ల మెజార్టీతో తనని గెలిపించాలని వారు కోరారు. అనంతరం టిడిపి సీనియర్ నాయకులు ముదుండి సురేంద్ర వర్మ (ఎంఎస్) మాట్లాడుతూ పాందువ్వ గ్రామంలో మండలంలోనే అత్యధిక మెజార్టీని ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి జుత్తిగ నాగరాజు, పిఎసి సభ్యులు వేగేశ్న సూర్యనారాయణ రాజు, డిసిసిబి మాజీ ఛైర్మన్ ముత్యాల రత్నం, జనసేన మండల అధ్యక్షులు యడవల్లి వెంకటేశ్వరరావు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి జుత్తిగ శ్రీనివాస్ పాల్గొన్నారు.


ఉండిలో రఘురామకృష్ణంరాజు ప్రచారం

93 శాతం ఓటరు స్లిప్పుల పంపిణీ పూర్తి : కలెక్టర్

ప్రజాశక్తి - నూజివీడు

ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో నేటి వరకూ 93 శాతం ఓటర్లకు ఓటరు స్లిప్పులు పంపిణీ జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ తెలిపారు. ఓటరు స్లిప్పుల్లో క్యూఆర్ కోడ్ కూడా ఉందని తెలిపారు. జిల్లాలో 16,37,430 మంది ఓటర్లకు గాను ఇప్పటివరకూ 15,21,928 మంది ఓటర్లకు క్యూఆర్ కోడ్‌లతో కూడిన ఓటరు స్లిప్పులను సంబంధిత బిఎల్‌ఒల ద్వారా పంపిణీ చేశారన్నారు. ఉంగుటూరు నియోజకవర్గంలో 2,06,437 మంది ఓటర్లకు గాను 2,03,658 మందికి, చింతలపూడి నియోజకవర్గంలో 2,73,069 మందికి గాను 2,63,537 మందికి, పోలవరం నియోజకవర్గంలో 2,53,981 మందికి గాను 2,39,876 మందికి, ఏలూరు నియోజకవర్గంలో 2,35,345 మందికి గాను 2,21,324 మందికి, నూజివీడు నియోజకవర్గంలో 2,38,981 మందికి గాను 2,22,381 మందికి, కైకలూరు నియోజకవర్గంలో 2,05,604 మందికి గాను 1,87,784 మందికి, దెందులూరు నియోజకవర్గంలో 2,24,013 మందికి గాను 1,83,368 మంది ఓటర్లకు ఓటరు స్లిప్పుల పంపిణీ పూర్తి చేశారన్నారు.





సార్వత్రిక సంగ్రామం



వాణిజ్య కేంద్రం.. సమస్యల గూడెం

పట్టిపీడిస్తున్న డ్రెయినేజీ సమస్య - తాగునీటి సమస్యతో జనం విలవిల


అధ్వానంగా ఉన్న డ్రెయినేజీ

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

ఇటు వాణిజ్యం.. అటు విద్యా కేంద్రంగా బాసిల్లుతున్న తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో అనేక సమస్యలు తిష్ట వేశాయి. దశాబ్దాలుగా సమస్యలను పరిష్కరించే నాధుడే లేడని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లక్ష జనాభా దాటిన తాడేపల్లిగూడెం పట్టణంలో సమస్యలు కోకోల్లలుగా ఉన్నాయి. పట్టణ ప్రజలను పట్టి పీడిస్తున్న సమస్యల్లో డ్రెయినేజీ వ్యవస్థ అత్యంత ప్రధానమైంది. ఇప్పటికీ అవుట్‌లెట్ లేక పట్టణంలోని మురుగునీటి పారుదల ప్రధాన వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. 14వ వార్డులో రైల్వేట్రాక్‌కు అనుబంధంగా నిర్మించిన డ్రెయినేజీకి రైల్వే శాఖ నుంచి పూర్తిస్థాయిలో అనుమతులు లేకపోవడంతో ప్రధాన అవుట్‌లెట్ లేకుండాపోయింది. అప్పటి ఎంపీ కనుమూరి బాపిరాజు రెండు కోట్ల రూపాయలు డ్రెయినేజీ నిర్మాణం కోసం కేటాయించారు. అయితే ఆ నిధులు మురిగిపోయాయి. రైల్వేశాఖ అనుమతులిస్తేగానీ తాడేపల్లిగూడెంలో సమస్య తీరదు. రైల్వేట్రాక్ పక్కన ప్రధాన డ్రెయిన్ ఉండటం వల్ల అనేక సాంకేతిక సమస్యలు తలెత్తుతాయని ఇంజినీరింగ్ అధికారులు చెబుతున్నారు. అయితే అండర్ గ్రౌండ్ పైప్‌లైన్ సిస్టమ్ ద్వారా మురుగునీరు పారుదల వ్యవస్థ ఏర్పాటు చేస్తే అటు రైల్వే వ్యవస్థకు, ఇటు పట్టణానికి ఇబ్బంది ఉండదని మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులు చెబుతున్నారు. కడకట్ల వద్ద యుటి (అండర్ టన్నెల్) మరొకటి నిర్మించాల్సి ఉంది. పదేళ్ల క్రితం అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణాలు ప్రారంభించారు. అయితే కేవలం పైప్‌లైన్లు వేసి మమ అనిపించారు. దీనికి అవుట్‌లెట్లు నిర్మించకపోవడం మరో సమస్య. అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి రూ.16 కోట్లు కేటాయించారు. తర్వాత ముఖ్యమంత్రిగా ఉన్న కిరణ్‌కుమార్‌రెడ్డి మరో రూ.15 కోట్లు కేటాయించారు. నిధులు వెచ్చించినా పనులు నేటికీ పూర్తి కాలేదు. అసంపూర్తిగా ఉన్న అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణం పట్టణ ప్రజలకు శాపంగా మారింది.

తాడేపల్లిగూడెంలో సుమారు 80 కిలోమీటర్ల మేర డ్రెయినేజీ విస్తరించి ఉంది. దీంతో పక్కా డ్రెయిన్ కేవలం 60 కిలోమీటర్ల మేర ఉంది. మరో 20 కిలోమీటర్లు డ్రెయిన్ నిర్మిస్తేగానీ మురుగునీటి సమస్య తీరదు. దీనివల్ల పట్టణంలో దోమలు విజృంభిస్తున్నాయి. దీనిపై మున్సిపల్ అధికారులను వివరణ కోరగా పట్టణంలో పూర్తిస్థాయిలో డ్రెయినేజీలు నిర్మించడానికి కోట్లాది రూపాయలు ఖర్చవుతాయని, ప్రస్తుతం నిధులు లేవని, ఇబ్బంది ఉన్నచోట్ల మాత్రమే డ్రెయినేజీ సమస్యను పరిష్కరిస్తున్నామని చెబుతున్నారు.


అసంపూర్తిగా వాటర్ స్టోరేజీ ట్యాంకు

ఫోకస్

తాగునీటి సమస్యతో విలవిల..

మరో ప్రధాన సమస్య తాగునీరు. ఈ సమస్య పూర్తిస్థాయిలో పరిష్కారం కావాలంటే పట్టణంలో రెండో సమ్మర్ స్టోరేజీ ట్యాంకు నిర్మాణం పూర్తి కావాల్సి ఉంది. అయితే ఇటుకలగుంటలో స్థల సేకరణ చేశారుగానీ నిధులు రాకపోవడంతో దశాబ్దాలుగా సమస్య పెండింగ్‌లోనే ఉంది. ప్రస్తుతం ప్రతి ఇంటికీ ఉదయం 40 లీటర్లు, సాయంత్రం 40 లీటర్ల చొప్పున తాగునీరు అందిస్తున్నామని మున్సిపల్ అధికారులు అంటున్నారు. అయితే తాగునీరు వచ్చే సమయంలో మోటార్లు వేసి నీరు తోడటం వల్ల శివారు కాలనీలకు నీరు అందని పరిస్థితి నెలకొంది.

అసంపూర్తిగా టిడ్కో ఇళ్ల నిర్మాణం..

పట్టణంలో మరో ప్రధాన సమస్య టిడ్కో ఇళ్ల నిర్మాణం. అయితే వాటిలో పలు ఇళ్లు పూర్తికాని పరిస్థితి. అయితే పూర్తయ్యి పంపిణీ చేసిన ఇళ్ల వద్ద తాగునీటి సౌకర్యం, వీధిదీపాలు లేని పరిస్థితి ఉంది. ఇళ్ల చుట్టూ అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. అలాగే పిచ్చిమొక్కలు పెరిగిపోయి తమ ఇళ్లలోకి పాములు వచ్చేస్తున్నాయని నివాసదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొత్తం 5,376 ఇళ్లు నిర్మించాల్సి ఉంది. ఇప్పటి వరకూ సుమారు 540 మంది లబ్ధిదారులు టిడ్కో ఇళ్లలోకి వెళ్లారు. అయితే లబ్ధిదారులెవ్వరికీ నేటికీ పట్టాలు పూర్తిస్థాయిలో అందజేయలేదు. కేవలం ఇళ్లలోకి వెళ్లేందుకు మాత్రమే నామమాత్ర పత్రాలు ఇచ్చారు. కొంతమంది లబ్ధిదారులకు అధికారికంగా ఇంటి తాళాలు కూడా ఇవ్వని పరిస్థితి.


టిడ్కో ఇళ్ల వద్ద మొలిచిన పిచ్చిమొక్కలు

గ్రామాల్లో రోషన్‌కుమార్ ప్రచారం

ప్రజాశక్తి - కామవరపుకోట

టిడిపి చింతలపూడి నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థి సొంగా రోషన్ కుమార్ సోమవారం కామవరపుకోట మండలం వాడ్లపల్లి, తడిచార్ల, రామన్నపాలెం, కొత్తూరు, ఉప్పలపాడు, కామవరపుకోట గ్రామాల్లో మండుటెండను సైతం లెక్కజేయకుండా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వడ్లపల్లి నుంచి ర్యాలీగా బయలుదేరి ప్రచారం మొదలుపెట్టిన ఆయనకు యువత, మహిళలు పెద్ద సంఖ్యలో మద్దతు తెలిపారు. వెళ్లిన ప్రతి గ్రామంలో ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రోషన్‌కుమార్ మాట్లాడుతూ వైసిపి నాయకులు టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇప్పుడున్న సంక్షేమ పథకాలు ఆగిపోతాయని, అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని, ఇందులో ఎలాంటి వాస్తవం లేదని తెలిపారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పుడున్న పథకాలతో పాటు మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని దీనికి ప్రజలందరూ మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ ఘంట మురళీ రామకృష్ణ, మద్దిపోటి నాగేశ్వరరావు, సర్పంచి పసుమర్తి పార్థసారధి, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న రోషన్‌కుమార్

సమస్యలపై పోరాడే నేతలను ఎన్నుకోండి

సిపిఐ ఏలూరు ఎంఎల్ఎ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

కోట్ల రూపాయలు అక్రమంగా ప్రచారాలకు ఖర్చుపెట్టి, ఓటర్లకు డబ్బులు వెదజల్లి, గెలిచిన తర్వాత ఖర్చుపెట్టిన డబ్బు ఇసుక, మట్టి, మైనింగ్, లిక్కర్ మాఫియా ద్వారా సంపాదించి ప్రజా సమస్యలను గాలికొదిలేసే నాయకులను కాకుండా నిత్యం ప్రజా సమస్యల కోసం పోరాడే నాయకులను ప్రజలు ఎన్నుకోవాలని ఇండియా వేదిక బలపర్చిన సిపిఐ ఏలూరు ఎంఎల్ఎ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావు అన్నారు. ప్రస్తుతం దేశంలో ఉన్న పరిస్థితుల్లో ఇండియా వేదిక అవసరం ఏంటి? ఇండియా వేదిక గెలిస్తే రాష్ట్రానికి వచ్చే లాభం ఏంటి? ఏలూరులో సిపిఐ అభ్యర్థిగా గెలిస్తే స్థానిక సమస్యల పరిష్కారానికి ఎలాంటి కృషి చేస్తారు వంటి ప్రశ్నలకు ప్రజాశక్తి ఇంటర్వ్యూలో బండి వెంకటేశ్వరరావు సమాధానాలు ఇచ్చారు.



ప్రశ్న : ఎన్నో సంవత్సరాల పోరాటాల చరిత్ర గల కమ్యూనిస్టు పార్టీ కాంగ్రెస్‌తో జతకట్టి ఇండియా వేదికలో కలవడానికి కారణం ఏంటి?

ప్రస్తుతం దేశంలో మతోన్మాద రాజకీయాలు నడుస్తున్నాయి. మేధావులు రచించిన రాజ్యాంగాన్ని తుంగలోతొక్కి లౌకిక వ్యవస్థను నాశనం చేసి మనుధర్మ శాస్త్రాన్ని రాజ్యాంగంగా ఆచరింపజేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో దేశంలో లౌకిక వ్యవస్థ పరిరక్షణ కోసం, ప్రభుత్వరంగ సంస్థలను కాపాడడం కోసం, మతసామరస్యాన్ని కాపాడడం కోసం బిజెపిని ఓడించాల్సిన అవసరం ఉంది. అందుకోసం కాంగ్రెస్‌తోపాటు ఆమ్‌ఆద్మీ, సిపిఎం, సిపిఐ, భారత్ బచావో వంటి లౌకిక శక్తులన్నీ ఒక వేదిక మీదకొచ్చాయి.



ప్రశ్న : రాష్ట్రాన్ని విడదీసి ప్రత్యేక హోదా ఇవ్వకుండా రాష్ట్రానికి కాంగ్రెస్ అన్యాయం చేసిందని విమర్శ ఉన్న నేపథ్యంలో ఇండియా వేదికను రాష్ట్ర ప్రజలు ఆదరిస్తారని అనుకుంటున్నారా?

రాష్ట్రానికి కాంగ్రెస్ అన్యాయం చేసిందనేది అపోహ మాత్రమే. రాష్ట్ర విభజన సమయంలో ఐదేళ్లు ప్రత్యేక హోదా ఇస్తామని కాంగ్రెస్ చెప్పినప్పటికీ అప్పటికే ప్రతిపక్షంలో ఉన్న బిజెపి పదేళ్లు హోదా ఇస్తామని చెప్పింది. అనంతరం అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రత్యేక హోదాతోపాటు రాష్ట్రానికి ఇవ్వాల్సిన విభజన హామీలు కూడా అమలు చేయలేదు. అందుకే కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మొదటి సంతకం రాష్ట్రానికి ప్రత్యేక హోదా చేస్తానని రాహుల్ గాంధీ ఇప్పటికే ప్రకటించారు. అంతేగాక రాష్ట్రానికి రావాల్సిన విభజన హామీలన్నీ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అమలు చేయడం జరుగుతుంది.

ప్రశ్న : ఎన్నో సంవత్సరాల పోరాటాల చరిత్ర ఉన్న కమ్యూనిస్టు పార్టీ నాయకులుగా ఉన్న మీరు ఎలాంటి పోరాటాల్లో పాల్గొన్నారు?

ఉద్యోగులు, కార్మికుల, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి జరిగే ప్రతి ఆందోళనలో భాగస్వామినై, కార్మిక, ఉద్యోగ పక్షపాతిగా 25 ఏళ్లుగా పనిచేస్తున్నాను. మున్సిపల్, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, ఫ్యాక్టరీ కార్మికుల సమస్యల కోసం 20 సంవత్సరాలుగా పోరాడుతూనే ఉన్నాను. పోరాటం ద్వారా అనేక సమస్యలు పరిష్కరించడం జరిగింది.

ప్రశ్న : ఇండియా వేదిక కేంద్రంలో అధికారంలోకి వస్తే ప్రజలకు ఎలాంటి ప్రయోజనాలు రావొచ్చు? ముఖ్యంగా రైతులకు, కార్మికులకు, పేదలకు, వ్యవసాయ కూలీలకు ఎలాంటి ప్రయోజనం ఉంటుంది?

ప్రభుత్వరంగ సంస్థలను పరిశ్రమలను రక్షించడం, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం, నిత్యావసర వస్తువుల ధరలను అదుపులోకి తెచ్చి పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉంచుతాం. అలాగే రైతులకు, ప్రజలకు నష్టం వాటిల్లే 2023 భూ యాజమాన్య హక్కు చట్టం రద్దు కోసం, రైతులకు పండించిన పంటలకు గిట్టుబాటు ధర వచ్చేలా, కౌలు రైతులకు అన్ని రకాల రాయితీలూ అందేలా, అర్హులైన అన్నివర్గాల ప్రజలకూ సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా కృషి చేస్తాను.

ప్రశ్న : జిల్లాలో ఎలాంటి సమస్యలు గుర్తించారు?

పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి, నిర్వాసితుల పునరావాసం ప్యాకేజీ నిధుల కోసం, జిల్లా మెట్ట ప్రాంతానికి సాగు, తాగునీరందించే చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తయ్యేలా నిధుల సాధన కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తాను.

ప్రశ్న : ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో స్థానికంగా ఎలాంటి సమస్యలు గుర్తించారు?

ఏలూరు నగరంలో అనేక సంవత్సరాలుగా ఏ పార్టీ అధికారంలో ఉన్నా నగర అభివృద్ధిలో ఆ పార్టీలు తీవ్ర నిర్లక్ష్యం వహించాయి. అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ వ్యవస్థ సక్రమంగా లేదు. ఏలూరు మధ్యలోంచి వెళ్తున్న జాలిపూడి మురుగు కాలువ చెత్తను తొలగించడంలో ఆ పాలకులు పూర్తిగా విఫలమయ్యారు. నగర పాలక సంస్థలో విలీనమైన ఏడు గ్రామ పంచాయతీలకు సంబంధించి తాగు, డ్రెయినేజీ, రోడ్లు, తదితర మౌలిక సమస్యల పరిష్కారానికి నోచుకోకుండా ఉన్నాయి. అలాగే ఏలూరు నగరంలో ట్రాఫిక్ సమస్య విపరీతంగా ఉంది. ఆయా సమస్యలను పరిష్కరించడంతోపాటు ఐదేళ్ల క్రితం పోణంగి రోడ్డులో నిర్మించిన టిడ్కో ఇళ్లను వాస్తవ లబ్ధిదారులకు అప్పగించేందుకు, ఏలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు శాశ్వత భవనాల నిర్మాణానికి, ఏలూరు కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలూ అందుబాటులో ఉండేలా కృషి చేస్తాం.

ప్రశ్న : ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఉపాధి అవకాశాలు మెరుగుపర్చేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటారు?

ఏలూరు ప్రజలకు జీవనాధారంగా ఉన్న రెండు జ్యూట్ మిల్లుల్లో ఇప్పటికే ఒకటి రెండేళ్ల క్రితం శాశ్వతంగా మూత పడింది. మరొకటి ఇటీవల లాకౌట్ ప్రకటించారు. రెండు జూట్ మిల్లుల మూత వల్ల సుమారు 5000 మంది కార్మికులు రోడ్డున పడ్డారు. కనీసం కొత్తూరు జ్యూట్ మిల్లు అయినా తెరిపించి కార్మికులకు న్యాయం చేయడానికి ప్రయత్నిస్తాను. అలాగే నగరంలో విలీనమైన ఏడు పంచాయతీ గ్రామాల ప్రజలకు ఉపాధి హామీ పనులు పునరుద్ధరించేందుకు కృషి చేస్తాను. ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తాను.

ప్రశ్న : చివరిగా ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలకు మీ విన్నపం ఏంటి?

ఉద్యోగులు, కార్మికులు, పెన్షనర్లు, మేధావులు, నిరుద్యోగ యువత ఓటు వేసే ముందు ఆలోచించి భారతదేశ లౌకికవ్యవస్థకు, ప్రభుత్వ రంగ సంస్థలు, పరిశ్రమలకు, ప్రజాస్వామ్య విలువలకు మతసామరస్యానికి తిలోదకాలు ఇస్తున్న బిజెపికి, బిజెపిని అంట కాగుతున్న పార్టీలకు స్వస్తిపలకాలని కోరుకుంటున్నాను. భారతదేశ లౌకిక వ్యవస్థ పరిరక్షణ కోసం, ప్రజాస్వామ్య విలువలు కాపాడడం కోసం, మతసామరస్యాన్ని పెంపొందించడం కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం, సిపిఐ అభ్యర్థిగా నన్ను గెలిపిస్తే మీకు సేవకుడిగా ఉంటాను. నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే కమ్యూనిస్టు పార్టీపైన మరోసారి మీ ఆదరణ, అభిమానం చూపించి, నా ఎన్నికల గుర్తు 'కంకి కొడవలి' పై మీ ఓటు వేసి గెలిపించాలని ప్రార్థిస్తున్నాను.

ఇండియా వేదికతోనే గ్రామాలాభివృద్ధి

కాంగ్రెస్ ఉంగుటూరు ఎంఎల్ఎ అభ్యర్థి పాతపాటి హరికుమార్ రాజు

ప్రజాశక్తి - గణపవరం

గ్రామాలు అభివృద్ధి కావాలంటే కేంద్రం, రాష్ట్రంలో ఇండియా వేదికతోనే సాధ్యపడుతుందని ఇండియా వేదిక బలపర్చిన కాంగ్రెస్ ఉంగుటూరు నియోజకవర్గ అభ్యర్థి పాతపాటి హరికుమార్ రాజు అన్నారు. సోమవారం వాకపల్లి గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. హరికుమార్‌రాజు ప్రతి ఇంటికీ వెళ్లి స్థానికులకు ఇండియా వేదిక ప్రచురించిన కరపత్రాలను అందజేసి హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. మతతత్వాన్ని రెచ్చగొట్టే బిజెపి, దాని తొత్తు పార్టీలు కావాలో మత సామరస్యం దేశ ప్రగతికి కృషి చేసే ఇండియా వేదిక కావాలో ప్రజలు తేల్చుకోవాలన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు జె.చంద్రశేఖర్, ఉంగుటూరు నియోజకవర్గ యువజన అధ్యక్షులు ఎర్రంశెట్టి సాయి నాగబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న హరికుమార్ రాజు

కౌన్సిలర్‌గానూ గెలవనివారు నాపై విమర్శలా..?


వైసిపి ఆచంట ఎంఎల్‌ఎ అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజు

ప్రజాశక్తి - ఆచంట

భీమవరంలో కనీసం కౌన్సిలర్‌గా గెలుపొందని బిజెపి నరసాపురం ఎంపీ అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ తనపై విమర్శలు, ఆరోపణలు చేయడం సరికాదని వైసిపి ఆచంట ఎంఎల్‌ఎ అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. తూర్పుపాలెంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. టిడిపి మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, బిజెపి నరసాపురం ఎంపీ అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాసవర్మ తనపై విమర్శలు చేయటం సరికాదన్నారు. భీమవరంలో కౌన్సిలర్‌గా గెలవని శ్రీనివాసవర్మ విమర్శల చేయడం తగదన్నారు. శ్రీనివాసవర్మ నువ్వు బిజెపి కార్యకర్త కాబట్టే సీటు వచ్చిందన్నారు. భూములు దోచేశానని సోషల్ మీడియాలో తనపై ప్రచారం చేస్తున్నారని, నిరూపించే దమ్ము ఉందా అని అన్నారు. అయోధ్య లంకలో ఇసుకను పితాని సత్యనారాయణ అక్రమంగా తరలించారన్నారు. రాజకీయాలు శాశ్వతం కాదని, తనకు బెదిరింపులు చేతకాదని, ఏక వచనంతో మాట్లాడడం తనకు తెలియదని చెప్పారు.

సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ వైసిపి రావాలి

పెనుగొండ :సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావాలని వైసిపి ఆచంట ఎంఎల్‌ఎ అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. సోమవారం ఆయన గుబ్బలవారి వీధిలో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా శ్రీరంగనాథరాజు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైసిపిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



పెనుగొండ : ప్రచారంలో శ్రీరంగనాథరాజు

టిడిపి కూటమితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

టిడిపి నూజివీడు ఎంఎల్‌ఎ అభ్యర్థి పార్థసారధి

ప్రజాశక్తి - ముసునూరు

రాష్ట్రంలో అభివృద్ధి చెందాలంటే టిడిపి కూటమి అధికారంలోకి రావాలని టిడిపి నూజివీడు ఎంఎల్‌ఎ అభ్యర్థి కొలుసు పార్థసారధి అన్నారు. ఆగిరిపల్లి మండలంలోని తోటపల్లి, సింగన్నగూడెం గ్రామాల్లో ఆయన సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సారధి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టిడిపి కూటమిని గెలిపించాలని కోరారు. వైసిపి ప్రభుత్వం ద్వారా లబ్ధి చేకూరి ఉంటే ఓటు వేయమని సిఎం జగన్ అడుగుతున్నారని, ప్రజలకు ఏం లబ్ధి జరిగిందో, నష్టం జరిగిందో లెక్కలతో సహా ఉన్నాయని తెలిపారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చాలా ఘోరమైందన్నారు. ఏ ప్రభుత్వమైనా ప్రజలకు భరోసా కలిగించి, సంతోషాన్ని, ఆనందాన్ని కలిగించేలా నిర్ణయాలు తీసుకోవాలన్నారు. భయభ్రాంతులకు గురి చేసే నిర్ణయాలి ఏ ప్రభుత్వం కూడా తీసుకోకూడదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రచారంలో కొలుసు పార్థసారధి

దళితులను మోసగించిన జగన్‌ను ఓడించాలి

దళిత వర్గాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాజు

ప్రజాశక్తి - ఉండి

దళితులను మోసగించిన వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని దళిత వర్గాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు చెట్టే రాజు పిలుపునిచ్చారు. టిడిపి కూటమి తరపున మండలంలోని కలిసిపూడిలో సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సిఎం జగన్ ఐదేళ్ల పాలనలో దళిత సంక్షేమానికి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదన్నారు. జగన్‌ను ఓడించకపోతే దళితులకు భవిష్యత్తు ఉండదన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు అధికారంలోకొస్తేనే మాదిగలకు భవిష్యత్తు ఉంటుందన్నారు. ఎస్‌సి వర్గీకరణకు టిడిపి కూటమి అనుకూలంగా ఉందని, అందుకే కూటమికే దళితుల మద్దతు అని చెప్పారు. మళ్లీ జగన్ అధికారంలోకొస్తే దళితులను బానిసలుగా చూస్తారని వ్యాఖ్యానించారు. దళితులపై దాడులు హత్యలు అత్యాచారాలు జరిగిన జగన్ నోరు విప్పలేదని విమర్శించారు. దళిత డ్రైవర్‌ను చంపి డోర్ డెలివరీ చేసిన ఎంఎల్‌సి అనంత బాబును పక్కన కూర్చోబెట్టుకున్నారన్నారు. సీతానగరంలో ప్రసాద్‌కి శిరోముండనం జరిగితే నిందితులపై చర్యలు తీసుకోలేదన్నారు. అంబేద్కర్ విదేశీ విద్య పథకానికి అంబేద్కర్ పేరు తొలగించి జగన్ పేరు పెట్టుకోవడం ఏంటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో దళిత వర్గాల ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు కోడి సుజ్ఞాన్ కుమార్, లక్ష్మిపో పద్మకుమార్, కలిసిపూడి ఎంపిటిసి సభ్యులు దంగేటి రామలింగేశ్వరరావు, సవరపు సన్నీ, ఉదయ్‌కుమార్, గోపీ, వినయ్, ప్రకాష్ పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో చింతమనేని ప్రచారం

ప్రజాశక్తి - దెందులూరు, ఏలూరు టౌన్

టిడిపి దెందులూరు ఎంఎల్‌ఎ అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ మండలంలోని దోసపాడు గ్రామంలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిడిపి నేత, మోదురి దోసపాడు గ్రామ సర్పంచి గోరింక యేసుమణి, శ్రీనివాసరావు, మరియదాసు ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ దోసపాడు గ్రామ ప్రజల ఆకాంక్ష తనకు తెలుసని, కొల్లేరు అభయారణ్యంలో అవినీతికి, లంచాలకు అవకాశం లేకుండా దోసపాడు ఎస్‌సి మత్స్యకారులు అభ్యున్నతి చెందేలా, వారిని అన్ని విధాలా ఆదుకునేలా ఆర్థికాభివృద్ధికి తాను కృషి చేస్తానని చెప్పారు. అనంతరం టిడిపి నేత కొత్త సాంబశివరావుతో కలిసి మోటార్‌సైకిల్‌పై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం పోతునూరులో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు కొత్త సాంబశివరావుతో పాటు పార్టీ గ్రామ అధ్యక్షుడు తలారి ధన్యకుమార్, పార్టీ కార్యదర్శి, బిసి సెల్ మండలాధ్యక్షుడు నున్న లక్ష్మణబాబు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జూనియర్ ఎన్‌టిఆర్ అభిమాన సంఘం అధ్యక్షుడు బొడ్డేటి మోహన్‌బాబు, తెలుగు యువత అధ్యక్షుడు జక్కుల ఆశాబాబు, బిసి సెల్ నేత డొక్కు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

టిడిపి కూటమితోనే రాష్ట్రాభివృద్ధి

మాజీ ఎంఎల్‌ఎ బండారు మాధవనాయుడు

ప్రజాశక్తి - మొగల్తూరు

టిడిపి కూటమితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని మాజీ ఎంఎల్‌ఎ బండారు మాధవ నాయుడు అన్నారు. మండలంలోని కాళీపట్నం పడమరలో జనసేన నరసాపురం ఎంఎల్‌ఎ అభ్యర్థి బొమ్మిడి నాయకర్ సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఎన్నికల మేనిఫెస్టోని ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో టిడిపి కూటమిని గెలిపించాలని కోరారు. ముందుగా టిడిపి నాయకులు జక్కంశెట్టి వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ ప్రచారంలో మేడిది బాబ్జి, గట్టెం శ్రీను, కవురు రంగా, కొల్లాటి హరి, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏలూరులో నేడు, రేపు పోస్టల్ బ్యాలెట్

రిటర్నింగ్ అధికారి ముక్కంటి

ప్రజాశక్తి - ఏలూరు

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాల మేరకు ఈ నెల 7, 8 తేదీల్లో ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఎన్నికల విధుల్లో నియమించబడిన ఉద్యోగులకు ప్రత్యేక పోస్టల్ బ్యాలెట్ కోసం ఏలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు ఏలూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎం.ముక్కంటి తెలిపారు. ఏలూరు నియోజకవర్గంలో ఓటు గలిగి ఏ ప్రాంతంలో ఎన్నికల విధుల్లో ఉన్నప్పటికీ వారందరికీ ఇక్కడ పోస్టల్ బ్యాలెట్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఫారం-12 ద్వారా దరఖాస్తు చేసుకొని ఆ నియోజకవర్గానికి సంబంధించిన పోస్టల్ బ్యాలెట్, ఏలూరు రిటర్నింగ్ అధికారి వారి కార్యాలయానికి వచ్చిందని, ఆ పోస్టల్ బ్యాలెట్లు ఆ ఉద్యోగులకు ఇస్తామని తెలిపారు. ఎక్కడ ఓటు నమోదై ఉందో అక్కడికే ఉద్యోగులు వెళ్లి ఫారం-12ను ఇచ్చి, పోస్టల్ బ్యాలెట్ వేసుకొనే అవకాశం 7, 8 తేదీల్లో ఎలక్షన్ కమిషన్ కల్పించిందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులను ఆయన కోరారు.

ప్రజలకు కాంగ్రెస్‌పై కోపం లేదు

మాజీ ఎంపీ కనుమూరి బాపిరాజు

ప్రజాశక్తి - పెనుమంట్ర

రాష్ట్ర ప్రజలకు అందరూ అనుకున్నట్లు కాంగ్రెస్ పార్టీపై ఎలాంటి కోపం లేదని కాంగ్రెస్ నేత, మాజీ ఎంపీ కనుమూరి బాపిరాజు అన్నారు. మార్టేరులో సోమవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ పదేళ్ల క్రితం జరిగిన వాస్తవ సంఘటనలు, రాష్ట్ర విభజనకు దారి తీసిన పరిస్థితులు అందరూ అర్థం చేసుకున్నారన్నారు. ఇప్పుడు ప్రజల దగ్గరకు వెళ్లి ఓటు అభ్యర్థిస్తే తప్పకుండా ఆదరిస్తారని బాపిరాజు అన్నారు. కాంగ్రెస్ నరసాపురం ఎంపీ అభ్యర్థి రెబిఆర్.నాయుడు, ఆచంట ఎంఎల్‌ఎ అభ్యర్థి నెక్కంటి సతీష్‌లను గెలిపించాలని కోరారు.

పలు గ్రామాల్లో నిమ్మల ప్రచారం

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

రాష్ట్రానికి జగన్ నుంచి విముక్తి జరిగేలా రానున్న వైసిపిని ఇంటికి సాగనంపేందుకు రైతులంతా సిద్ధంగా ఉన్నారని టిడిపి పాలకొల్లు ఎంఎల్‌ఎ అభ్యర్థి నిమ్మల రామానాయుడు అన్నారు. మన పాలకొల్లు మన రామానాయుడు ఇంటింటి ప్రచారంలో భాగంగా మండలంలోని చందపర్రు, ఆగర్తిపాలెం, తిల్లపూడి, వెంకటాపురం, అరటకట్ల గ్రామాల్లో సోమవారం ఆయన సైకిల్‌పై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ సేవకునిగా పని చేస్తున్న తనకు మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, ఈ ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని బేరీజు వేసుకోవాలని కోరారు. జగన్ పాలనలో రైతులు, బిసిలు, ఎస్‌సిలు మోసపోయారన్నారు. బిసి, ఎస్‌సిలకు గత టిడిపి ప్రభుత్వంలో అమలు జరిగిన అన్ని సంక్షేమ పథకాలను జగన్ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో నాయకులు నున్నబోయిన శ్రీనివాసరావు, కోడి విజయభాస్కర్, దేవరపల్లి రామకృష్ణ, కామిశెట్టి అయ్యప్పనాయుడు, ఇంటి శ్రీరాముడు, నడపని జగపతిరావు పాల్గొన్నారు.

టిడిపి కూటమి విజయం చారిత్రాత్మక అవసరం

జనసేన ఎంఎల్‌ఎ అభ్యర్థి బొలిశెట్టి

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

రాష్ట్రంలో టిడిపి కూటమిని అధికారంలోకి తీసుకురావడం చారిత్రాత్మక అవసరమని జనసేన తాడేపల్లిగూడెం ఎంఎల్‌ఎ అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. పాతూరులోని 10, 12 వార్డుల్లో బొలిశెట్టి, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వలవల బాబ్జి, బిజెపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఈతకోట తాతాజీ సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఒక పక్క అవినీతి, మరోపక్క అధికారుల అండతో కబ్జాలకు పాల్పడుతున్న కొట్టు సత్యనారాయణను ఓడించాలన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్ అధికారంలోకొస్తే మన ఆస్తులు దోచుకునే ప్రమాదం ఉందన్నారు. వాటిపై కనీసం కోర్టుకు కూడా వెళ్లలేని విధంగా యాక్ట్ రూపొందించారన్నారు. రాష్ట్రంలో రామరాజ్యం రావాలంటే టిడిపి కూటమి అధికారంలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'టిడిపి కూటమి గెలుపునకు కృషి చేయాలి'

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

రానున్న ఎన్నికల్లో టిడిపి కూటమి అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని జనసేన పోలవరం ఎంఎల్‌ఎ అభ్యర్థి చిర్రి బాలరాజు అన్నారు. మండలంలోని స్వర్ణవారిగూడెం, ములగలంపల్లి, పి.అంకంపాలెం, కామయ్యపాలెం పంచాయతీల్లో సోమవారం ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి కూటమి తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. టిడిపి కూటమి ప్రభుత్వం గెలిస్తే అన్ని తరగతుల వారికి సంక్షేమ పథకాలు అందించనున్నట్లు చెప్పారు. అనంతరం ఆయా గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గడ్డమనుగు రవి, రాము, ఎంపిటిసి సభ్యులు నాలి శ్రీను, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తాం

టిడిపి ఎంపీ, ఎంఎల్‌ఎ అభ్యర్థులు మహేష్‌కుమార్‌యాదవ్, రోషన్‌కుమార్

ప్రజాశక్తి - చింతలపూడి


ప్రచారంలో టిడిపి ఎంపీ, ఎంఎల్‌ఎ అభ్యర్థులు

2014లో టిడిపి హయాంలో చింతలపూడి ఎత్తిపోతల పథకం 65 శాతం పూర్తయిందని, 2024లో అధికారంలోకొచ్చాక 35 శాతం పూర్తిచేసి రైతులకు సాగునీరు అందిస్తామని టిడిపి ఏలూరు ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్‌కుమార్‌యాదవ్, చింతలపూడి ఎంఎల్‌ఎ అభ్యర్థి సొంగా రోషన్‌కుమార్ హామీ ఇచ్చారు. మండలంలోని రంగాపురం గ్రామ పరిధిలో వారు సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టామహేష్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ సిఎం జగన్ ఐదేళ్లు తాడేపల్లి ప్యాలెస్‌లోనే ఉన్నారన్నారు. రాష్ట్రంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటుంటే ఆయన తాడేపల్లి ప్యాలెస్‌లో రకరకాల భోజనాలు చేసుకుంటూ ఉన్నారన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు టిడిపి హయాంలో వేసినవే అన్నారు. పామాయిల్ రైతులకు టిడిపి కూటమి అధికారంలోకి రాగానే కనీస మద్దతు ధర కల్పిస్తానన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోయిన రైతులకు ప్రస్తుతం ఉన్న మార్కెట్ ప్రకారంగా నష్టపరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు. రోషన్‌కుమార్ మాట్లాడుతూ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసమే రాజకీయాల్లోకి వచ్చానన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి కూటమిని గెలిపించాలని కోరారు.

లింగపాలెం మండలం రంగాపురం గ్రామంలో ఆదివారం రాత్రి టిడిపి ర్యాలీ జరుగుతుండగా కొందరు సైరాన్ వేసుకుని రెచ్చగొట్టేవిధంగా చేశారన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. మీరు ఏం చేశారో ప్రజలకు చెప్పాలని, ఇలాంటి పనులు చేయడం సరికాదని చెప్పారు.

అభివృద్ధి, సంక్షేమం చూసి ఓటేయాలి : ముదునూరి

ప్రజాశక్తి - నరసాపురం

నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓటేయాలని వైసిపి నరసాపురం ఎంఎల్‌ఎ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మండలంలోని కొత్త నవరసపురం గ్రామంలో ప్రజ ఆశీర్వాద ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాదరాజు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో ఇంటింటికీ రేషన్, పెన్షన్ పంపిణీ చేశామన్నారు. నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి చేశామని చెప్పారు. రానున్న ఎన్నికల్లో వైసిపిని గెలిపించాలని కోరారు. నియోజకవర్గానికి మరోసారి సేవ చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. ముదునూరి ప్రసాదరాజు సతీమణి ముదునూరి శారదవాణి 16 వార్డులో ఎన్నికల ప్రచారంలో నిర్వహించారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా

పోలవరం స్వతంత్ర ఎంఎల్‌ఎ అభ్యర్థి సూర్యచంద్రం

ప్రజాశక్తి - బుట్టాయగూడెం



రానున్న ఎన్నికల్లో తనను ఎంఎల్‌ఎగా గెలిపించాలని, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని పోలవరం స్వతంత్ర ఎంఎల్‌ఎ అభ్యర్థి మొడియం సూర్యచంద్రం అన్నారు. ఆయన సోమవారం పలు చోట్ల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జీలుగుమిల్లి మండలంలో రైతుగూడెం, మునగలంపల్లి గ్రామాల్లో, బుట్టాయగూడెం మండలంలో రెడ్డిగణపవరం, బుట్టాయగూడెం గ్రామాల్లో ఆయన సోమవారం ప్రచారం చేశారు. మాజీ ఎంఎల్‌ఎ లక్ష్మణరావు, మనవడు, వంకా శ్రీనివాసరావు మేనల్లుడు మొడియం సూర్యచంద్రం టిడిపి కూటమి సీటు కోసం ప్రయత్నించి దక్కకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. సోమవారం నిర్వహించిన ప్రచారంలో ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తనను గెలిపించాలని, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు.

ఇండియా వేదికతోనే ప్రత్యేక హోదా

కాంగ్రెస్ ఉండి ఎంఎల్‌ఎ అభ్యర్థి గోపాలకృష్ణంరాజు

ప్రజాశక్తి - ఉండి

ఇండియా వేదికతోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తుందని కాంగ్రెస్ ఉండి ఎంఎల్‌ఎ అభ్యర్థి వేగేశ్న వెంకట గోపాలకృష్ణంరాజు అన్నారు. ఉండి మెయిన్ సెంటర్‌లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాలకృష్ణంరాజు, సిపిఎం ఉండి మండల కార్యదర్శి ధనికొండ శ్రీనివాస్, సిపిఐ ఏరియా కార్యదర్శి కలిశెట్టి వెంకట్రావు మాట్లాడుతూ ఇండియా వేదికతోనే ప్రత్యేక హోదా సాధ్యపడుతుందని, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే అవకాశం వస్తుందని చెప్పారు. ఎఐసిసి మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ నిర్వహించిన భారత్ జోడోయాత్ర ద్వారా దేశ ప్రజల సమస్యలను తెలుసుకున్నారన్నారు. పోలవరం ప్రాజెక్టును కాంగ్రెస్ హయాంలోనే ప్రారంభించామని, పదేళ్లు గడిచినప్పటికీ నేటికీ ప్రాజెక్టు పూర్తి చేయకపోవడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు వారాడ కొండలరావు, సిపిఎం నాయకులు కొట్టాడ వెంకటేశ్వరరావు, రామకూరి వెంకటరత్నం, నక్కా వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు అడబాల శ్రీనివాస్, బొర్రా పార్థు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై దుష్ప్రచారం

మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు

ప్రజాశక్తి - తణుకు రూరల్

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై చంద్రబాబునాయుడు, లోకేష్ దుష్ప్రచారం చేస్తున్నారని మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. స్థానిక వైసిపి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2019లో అసెంబ్లీలో ఇది మంచి యాక్ట్ అంటూ పయ్యావుల కేశవ్ మాట్లడారన్నారు. టిడిపి ఎంఎల్‌ఎలు అసెంబ్లీ సాక్షిగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ గొప్పదని చెప్పారని గుర్తు చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ని టిడిపి ప్రభుత్వంలోనే తీసుకొద్దామని ప్రయత్నం చేశారన్నారు. సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తోచలకరాయుడుపాలెంలో విజయరాజు ప్రచారం

ప్రజాశక్తి - చింతలపూడి

లింగపాలెం మండలం తువ్వచలకరాయుడుపాలెం గ్రామంలో వైసిపి చింతలపూడి ఎంఎల్‌ఎ అభ్యర్థి కంభం విజయరాజు సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో పాల్గొన్న ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైసిపిని గెలిపించాలని, హైదరాబాద్‌వారిని హైదరాబాద్‌కు, సినిమావారిని సినిమా వాళ్ల దగ్గరికి, ఢిల్లీ వారికి ఢిల్లీకి పంపించాలన్నారు. రాష్ట్రం విడిపోయి పదేళ్లు కావాస్తున్నా ఒక్కరికి కూడా ఇక్కడ ఇల్లు లేదన్నారు.

జనసేన తరపున ప్రచారం

నరసాపురం: నరసాపురం పట్టణంలోని 30వ వార్డులో 'మనకోసం మన నాయకర్' కార్యక్రమం నిర్వహించారు. అభ్యర్థితోపాటు నేతలు పాల్గొన్నారు.

నోట్ల కట్టలు తెగుతున్నాయ్..!

(మొదటి పేజీ నుంచి)

వరకూ నగదు పంపిణీ చేయగా, పశ్చిమగోదావరి జిల్లాలోని కొన్ని నియోజకవర్గాల్లో రూ.రెండు వేలు వరకూ ఇచ్చినట్లు తెలిసింది. ఇప్పటి నుంచే నగదు పంపిణీ చేస్తున్న నాయకులు ఎన్నికల ముందు ప్రతిపక్షాలు పంపిణీ చేసిన నగదును బట్టి మరోసారి ఇవ్వాలని ప్రణాళికలు సైతం రూపొందించుకున్నట్లు తెలిసింది.

రూ.కోట్లు కుమ్మరింపు

ప్రధాన పార్టీలైన టిడిపి కూటమి, వైసిపిఅభ్యర్థులు ఎన్నికల్లో గెలుపు కోసం రూ.కోట్లు కుమ్మరించేస్తున్న పరిస్థితి నెలకొంది. ప్రతి నియోజకవర్గంలోనూ రెండు లక్షలకుపైగా ఓటర్లు ఉన్నారు. ఓటుకు రూ.వెయ్యి చొప్పున పంపిణీ చేసినా రూ.20 కోట్ల నుంచి రూ.25 కోట్లు వరకూ పంపిణీ చేయాల్సి ఉంటుంది. ఓటుకు రూ.రెండు వేలు ఇస్తే రూ.40 కోట్లు పంపిణీ చేయాల్సి ఉంటుంది. ఇక మద్యం ఏరులై పారిస్తున్నారు. ఇంకా తాయిలాల పేరుతో బహుమతులు అందిస్తున్నారు. స్థానిక నాయకులను తమవైపు తిప్పుకునేందుకు రూ.లక్షలు ఎర వేశారు. ప్రచారంలో పెద్దఎత్తున డబ్బు ఖర్చు చేస్తున్నారు. ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులంతా రూ.కోట్లు కుమ్మరించేస్తున్న పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది. నగదు ప్రవాహాన్ని అడ్డుకునేందుకు ఎక్కడా కఠిన చర్యలు తీసుకున్న దాఖలాల్లేకుండాపోయాయి. అధికారులు కేవలం ప్రకటనలకే పరిమితమవుతున్నారు. రూ.కోట్లు కుమ్మరిస్తున్న నాయకులు గెలిచిన తర్వాత ప్రజలకు సేవచేస్తారా.. అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారతారో ఆలోచించాల్సిన బాధ్యత ఓటర్లపై ఉంది.

పకడ్బందీగా ఇవిఎంల కమిషనింగ్

(మొదటి పేజీ నుంచి)

సంబంధిత బెల్ ఇంజినీర్లను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. వీరి వెంట ఏలూరు రిటర్నింగ్ అధికారి ఎం.ముక్కంటి, జెడ్‌పి సిఇఒ కె.సుబ్బారావు, తహశీల్దార్ మురార్జి ఉ న్నారు.

చింతలపూడి: కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ ఇవిఎంల కమిషనింగ్ జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ తెలిపారు. సోమవారం చింతలపూడి వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహిస్తున్న చింతలపూడి నియోజకవర్గ ఇవిఎంల కమిషనింగ్ ప్రక్రియను ఆయన సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఇవిఎంల కమిషనింగ్ ప్రక్రియలో పాల్గొన్న ఉద్యోగులు ప్రాధాన్యతాక్రమంలో ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా ప్రతి టేబుల్ వద్దకు వెళ్లి ఇవియం కమిషనింగ్ అమర్చే విధానాన్ని గమనించారు. ఇవిఎంలో బ్యాలెట్ అమర్చిన తర్వాత సీల్ వేసే విధానాన్ని పరిశీలించారు. కమిషనింగ్ పూర్తయిన ఇవిఎంలను స్ట్రాంగ్‌రూమ్‌లో భద్రపర్చే విధానాన్ని పరిశీలించారు. కమిషనింగ్ సక్రమంగా జరుగుతున్నది, లేనిదీ పోటీలో ఉన్న అభ్యర్థుల ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. కమిషనింగ్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని చింతలపూడి రిటర్నింగ్ అధికారి కె.అద్దయ్యను ఆదేశించారు. కార్యక్రమంలో ఎఆర్‌ఒ జోజి, డ్వామా పీడీ ఎ.రాము, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణకు 'ఇండియా'ను గెలిపించాలి

(మొదటి పేజీ నుంచి)

వైసిపిలకే వేసే ఓట్లు బిజెపికే చెందుతాయన్నారు. ఆర్థిక వనరులన్నింటినీ కేవలం కొంతమంది కార్పొరేట్లకు దారాదత్తం చేయడం ద్వారా ప్రజలను పేదరికంలోకి బిజెపి నెట్టేస్తుందన్నారు. ఒక శాతం ఓట్లు కూడా రాష్ట్రంలో లేని బిజెపి ఆరు పార్లమెంటు, 10 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేయడం విడ్డూరమన్నారు. కుల, మత విద్వేషాలను రెచ్చగొడుతున్న బిజెపిని అన్ని స్థానాల్లో ఓడించి మన రాష్ట్రంలో విద్వేషాలకు, విధ్వంసానికి తావులేని రాష్ట్ర ప్రజలు నిరూపించాలన్నారు. ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించి అధికారం కట్టబెట్టాలన్నారు. వేదిక రాష్ట్ర కోకన్వీనర్ కె.విజయరావు మాట్లాడుతూ ముంబయి ఐఐటిలో విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న 30 శాతం విద్యార్థులకు ఉద్యోగాలు లేవన్నారు. నిరుద్యోగులకు రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామన్న మోడీ పది లక్షల ఉద్యోగులు కూడా ఇవ్వలేదన్నారు. మాజీ ఐఎఎస్ అధికారి బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ బిజెపి సంపద, వనరులను అదాని, అంబానీలకు దోచిపెడుతుందన్నారు. రైతులు సాగునీరు కూడా కొనుక్కోవలసిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ప్రజలు లెఫ్ట్ పార్టీలకు మద్దతివ్వాలన్నారు. కాంగ్రెస్ నరసాపురం ఎంపీ అభ్యర్థి కెబిఆర్.నాయుడు మాట్లాడుతూ రాహుల్‌గాంధీ మొట్టమొదటి సంతకం ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదాపై పెడతారన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రజలను, దేశాన్ని ప్రమాదపుటంచుకు తీసుకెళ్లిందన్నారు. రాజ్యాంగ హక్కులను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. రాష్ట్రంలోని టిడిపి, జనసేన, వైసిపి బిజెపికి పొత్తు, తొత్తులుగా వ్యవహరిస్తున్నాయన్నారు. రిటైర్డ్ ప్రిన్సిపల్ మనోరమ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం మతం, ప్రాంతం, భాష పేరుతో దేశ ప్రజలను విభజిస్తుందన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు మాట్లాడుతూ కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణంతోపాటు విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కాపాడుకోవాలంటే ఇండియా వేదిక అధికారంలోకి రావాలన్నారు. కార్యక్రమంలో నేతలు కౌరు పెద్దిరాజు, నెక్కంటి సుబ్బారావు, ముచ్చర్ల త్రిమూర్తులు, పొగాకు పూర్ణ, నారాయణరావు, పొన్నాడ రాము, జల్లి రామ్మోహన్‌రావు, యడ్ల చిట్టిబాబు పాల్గొన్నారు.

పశ్చిమలో పోస్టల్ ఓటింగ్ ప్రారంభం

(మొదటి పేజీ నుంచి)

హోమ్ ఓటింగ్ ప్రక్రియ విజయవంతంగా సాగింది. 1118 మంది ఓటర్లకుగాను 1088 మంది హోమ్ ఓటింగ్‌ను వినియోగించుకున్నారు. కేవలం 30 మంది మాత్రమే వివిధ కారణాల వల్ల హోమ్ ఓటింగ్ వినియోగించుకోలేకపోయారు. అయితే జిల్లాలో సోమవారం నిర్వహించిన ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ తొలిరోజు ప్రశాంతంగా ప్రారంభమైంది. జిల్లాలో ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ఏడు ఫెసిలిటేషన్ సెంటర్లలో ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేందుకు ఉద్యోగులు ఉదయం నుంచే కేంద్రాలకు పోటెత్తారు. ఓటర్ల ఐడెంటిటీ, ఓటర్ గుర్తింపు కార్డు పరిశీలన అనంతరం పోలీసులు ఫెసిలిటేషన్ సెంటర్లోకి అనుమతించారు. అయితే పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు సుమారు గంటపాటు సమయం పట్టిందని ఉద్యోగులు తెలిపారు. జిల్లాలో పోస్టల్ బ్యాలెట్‌కు 13,854 మంది దరఖాస్తు చేసుకున్నారు. తొలిరోజు నిర్వహించిన ఓటింగ్‌లో 7,540 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆచంటలో 1,483 మంది దరఖాస్తు చేసుకోగా 855 మంది, పాలకొల్లులో 2,021 మందికిగాను 1,357 మంది, నరసాపురంలో 1583 మందికిగాను 888 మంది, భీమవరంలో 2,781 మందికిగాను 1,295 మంది, ఉండిలో 1,625 మందికిగాను 1,034 మంది, తణుకులో 2,156 మందికిగాను 1,138 మంది, తాడేపల్లిగూడెంలో 2,011 మందికిగాను 973 మంది ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. భీమవరం ఎస్‌ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో భీమవరం, ఉండి నియోజకవర్గాలకు సంబంధించి ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లను జిల్లా ఎన్నికల అధికారి సుమిత్‌కుమార్ పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను సకాలంలో వేగవంతంగా పూర్తి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల విధుల్లో ఉండి జిల్లాలో ఓటు హక్కు కలిగి మే ఒకటి నాటికి దరఖాస్తు చేసుకోలేకపోయిన వారూ నియోజకవర్గ ఫెసిలిటేషన్ సెంటర్‌లో పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవచ్చునని తెలిపారు.

ఉమాదేవి నేత్రాలు దానం


ఉమాదేవి (ఫైల్‌ఫోటో)

ప్రజాశక్తి - ఏలూరు

ఏలూరులో పవర్ పేటకు చెందిన బొబ్బా ఉమాదేవి (78) సోమవారం మధ్యాహ్నం మృతి చెందడంతో ఆమె నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేశారు. ఉమాదేవి సత్రంపాడులో రేషన్‌డీలర్‌గా చేశారు. వయోభారంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యులు ఎల్‌వి.ప్రసాద్ నేత్ర వైద్యశాల సిబ్బంది ఉమాదేవి కార్నియాలను సేకరించారు.

ఆసరా సొమ్ము రాలేదంటూ ఆందోళన

ప్రజాశక్తి - మొగల్తూరు

నాలుగో విడత ఆసరా సొమ్ము రాలేదంటూ పేరుపాలెం పంచాయతీ దిబ్బలపల్లవపాలెం డ్వాక్రా మహిళలు సోమవారం స్థానిక ఐకెపి కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా డ్వాక్రా మహిళలు మాట్లాడుతూ ఫిబ్రవరి 2వ తేదిన ముఖ్యమంత్రి ఆసరా డబ్బు విడుదల చేస్తున్నట్లు బటన్ నొక్కారన్నారు. అయినప్పటికీ తమ గ్రూప్ పొదుపు ఖాతాల్లో నాలుగో విడత ఆసరా రుణమాఫీ జమ కాలేదన్నారు. ఇటీవల తమ గ్రామంలో ఎన్నికల ప్రచారానికి వచ్చిన ప్రభుత్వ విప్ ముదునూరి ప్రసాదరాజు అందరు బిసి కులాలకు చెందిన డ్వాక్రా మహిళలకు రుణమాఫీ పడిందని చెప్పారని, అయితే తాము బ్యాంకుకు వెళ్తే నేటికీ జమ కాలేదని అధికారులు తెలిపారన్నారు. దీంతో తాము మొగల్తూరు ఐకెపి కార్యాలయానికి వచ్చి అధికారులను అడగ్గా 'మీ గ్రూపులకు డబ్బులు రాలేదు' అని వస్తే 'తామే మీకు దగ్గరుండి ఇప్పిస్తాం' అని ఐకెపి అధికారులు చెప్పారన్నారు. దీంతో తాము ఐకెపి కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన చేశారు. తమకు రుణమాఫీ డబ్బు తక్షణమే పడే విధంగా చూడాలని డిమాండ్ చేశారు.

తీరంలో తాగునీటి సమస్య పరిష్కరిస్తా

ఇండియా వేదిక అభ్యర్థి కానూరు బుజ్జి

ప్రజాశక్తి - నరసాపురం

తీరంలో తాగునీటి సమస్య లేకుండా చేస్తానని నర్సాపురం నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కానూరి ఉదయభాస్కర్ కృష్ణప్రసాద్ (బుజ్జి) అన్నారు. సోమవారం మండలంలోని తూర్పుతాళ్లు, సారవ గ్రామాల్లో కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతూ చాలా గ్రామాల్లో తాగునీరు సమస్య చాలా దారుణంగా ఉందని, నీటి సమస్యను తీర్చలేని ప్రభుత్వాలను ఓడించాలని పిలుపునిచ్చారు. ప్రత్యేక హోదా, గోదావరిపై వంతెన నిర్మాణం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో కౌరు పెద్దిరాజు, ముచ్చర్ల త్రిమూర్తులు, గుబ్బల కృష్ణారావు పాల్గొన్నారు.

పోలీసుల కవాతు

ప్రజాశక్తి - మొగల్తూరు

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రజలంతా సహకరించాలని ఎస్ఐ కె.వెంకటరమణ పిలుపునిచ్చారు. మొగల్తూరు గ్రామంలోని కుక్కలవారితోట, మసీద్ సెంటర్, గాంధీ బొమ్మల సెంటర్ తదితర ప్రాంతాల్లో సోమవారం కేంద్ర బలగాలతో కలిసి పోలీస్ సిబ్బంది కవాతు నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరుగుతాయని అన్నారు. ప్రజలకు భరోసా కల్పించేందుకు కవాతు నిర్వహిస్తున్నామన్నారు. ఓటర్లంతా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.

'కేంద్ర సహకారంతోనే రాష్ట్రాభివృద్ధి'

ప్రజాశక్తి - నరసాపురం

కేంద్ర సహకారం లేనిదే రాష్ట్రం నడవడం కష్టమని కాపు సౌత్ ఇండియా కన్వీనర్ దాసరి రాము అన్నారు. సోమవారం పట్టణంలోని జనసేన కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో నరసాపురం బిజెపి ఎంపీ అభ్యర్థి శ్రీనివాస్ వర్మ, ఎంఎల్ఎ అభ్యర్థి బొమ్మిడి నాయకర్‌ను గెలిపించాలని కోరారు. అన్ని వర్గాలకు అండగా జనసేన నిలుస్తుందన్నారు. చుట్టుపక్క రాష్ట్రాలలో ఎక్కడా దొరకని మందు బ్రాండ్లు ఎపిలో దొరుకుతాయన్నారు. మళ్లీ రాష్ట్రం గాడిలో పడాలంటే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. జనసేన అధికారం కోసం వచ్చిన పార్టీ కాదు, సేవ చేయడం కోసం వచ్చిన పార్టీ అన్నారు. వ్యతిరేక ఓట్లు చీలకూడదని టిడిపి, జనసేన పొత్తు పెట్టుకుందన్నారు. అనంతరం జనసేన రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళీకృష్ణ పిఠాపురంలో నెగ్గేది పవన్ కళ్యాణ్ అని, పవన్ భారీ మెజారిటీతో గెలుపొందుతారన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధనపు ప్రసాద్, చినిమిల్లి సత్యనారాయణ, మాదాసు కోటేశ్వరరావు, గుబ్బల మార్రాజు, పోలిశెట్టి నళిని పాల్గొన్నారు.

10 నుంచి అమ్మవార్ల జాతర

ప్రజాశక్తి - కాళ్ళ

మండల కేంద్రమైన కాళ్ళ గ్రామంలో వేంచేసియున్న గ్రామ దేవతలైన మహంకాళమ్మ, వెంకమ్మ అమ్మవార్ల జాతర ఈనెల 10వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహించినట్లు జాతర కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవార్ల జాతర కమిటీ సభ్యులు సోమవారం విలేకరులతో మాట్లాడారు. అమ్మవార్ల జాతర ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. అదేవిధంగా ఈ ఏడాది కూడా అమ్మవార్ల జాతర వైభవోపేతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు జాతర కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ సభ్యులు పెంటపాటి వెంకట నాగేశ్వరరావు, మాజీ సర్పంచి బండారు వేణుగోపాలరావు, ఉప సర్పంచి పన్నాసి వెంకటేశ్వరరావు(అబ్బులు), పంచాయతీ వార్డు సభ్యులు నిమ్మల నాగేశ్వరరావు, బండారు శ్రీనివాసరావు(చంటి) పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్నసమారాధన

ప్రజాశక్తి - మొగల్తూరు

మొగల్తూరు పంచాయతీ దయల్ దాస్ పేటలోఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం రాత్రి భారీ అన్న సమారాధన నిర్వహించారు. భూసమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలు ఇటీవల ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవాల ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన అన్న సమారాధనలో అధిక సంఖ్యలో యాత్రికులు పాల్గొన్నారు. అన్న సమారాధనలో పాల్గొన్న యాత్రికులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

దర్జాగా నీటి చౌర్యం..

హెచ్చరికలకే పరిమితమైన అధికారులు

ప్రజాశక్తి - ఉండి



పంటకాలువలోకి నీటిని తోడుతున్న ఇంజన్

దర్జాగా నీటిని చౌర్యం చేస్తున్నప్పటికీ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం చర్చనీయాంశమైంది. రెండు రోజుల్లో కాలువలను నిలుపుదల చేయడం జరుగుతుందని, గ్రామపంచాయతీ చెరువులకు నీటిని నింపుకోవాలని, నీటిని చౌర్యం చేసి ఎవరైనా తమ చేపల రొయ్యల చెరువులకు నీటిని నింపుకోవడం జరిగితే కఠిన చర్యలు తప్పవని జల వనరుల శాఖ అధికారులు హెచ్చరికలను ఆక్వా రైతులు పట్టించుకోకపోవడం విచిత్రం. ఉండి పంట కాలువలో ఇంజన్లు వేసి నీటిని చెరువులలోకి తోడేస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం వెనుక మతలబు ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. అధికారులు కాసులకు కక్కుర్తి పడకుండా నీటి చౌర్యాన్ని అరికట్టాలని అధికారులను పలువురు వేడుకుంటున్నారు.

ప్రతిఒక్కరూ నిర్భయంగా ఓటేయాలి

డిఎన్ఆర్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పల్లారావు, సీతారామరాజు

ప్రజాశక్తి - భీమవరం


మాట్లాడుతున్న పల్లారావు, సీతారామరాజు

జీవుల మనుగడకు ఆధారం ప్రాణవాయువని, ప్రజాస్వామ్య మనుగడకు ఆధారం ఓటు ఒక్కటేనని డిఎన్ఆర్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కె.పల్లారావు, పి.సీ తారామరాజు అన్నారు. 13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలంటూ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరపత్రాలను డిఎన్ఆర్ కళాశాల అసిస్టెంట్ సెక్రటరీ కె.శివరామరాజు ఆవిష్కరించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా కుల, మతాలకతీతంగా నిర్భయంగా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మన భారతదేశమని, 97 కోట్లపైన ఓటర్లు కలిగిన దేశం మనదని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యప్రకాశ్, భట్టిప్రోలు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఓటును నమ్ముకోండి అమ్ముకోవద్దని, ఓటు అనే ఆయుధంతో సమ సమాజాన్ని నిర్మిద్దామని అన్నారు. అనంతరం ఓటర్ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు ఉదయ్ కుమార్, సీసలి రాము, బోండా రాంబాబు, బోస్ రాజు పాల్గొన్నారు.

రైతులకు గోనెసంచులు అందించాలి

కౌలురైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు

ప్రజాశక్తి - భీమవరం


నిరసన తెలుపుతున్న రైతులు

జిల్లాలో ధాన్యం కొనుగోలుకు సంబంధించి గోనెసంచుల సమస్య తీవ్రంగా ఉందని, తక్షణం గోనెసంచులు అందించాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి శెట్టి రామాంజనేయులు డిమాండ్ చేశారు. చిరిగిపోయిన పాత సంచులు కాకుండా కొత్త సంచులు ఇవ్వాలని కోరారు. సోమవారం జిల్లాలోని పోడూరు, యలమంచిలి, నరసాపురం, పెనుమంట్ర, అత్తిలి మండలాల్లో పర్యటించిన ఆయన పలువురు కౌలురైతుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ గోనెసంచులు అందడంలేదని, ఇచ్చిన సంచులు 40 శాతం చిరిగి పోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారన్నారు. సమస్యపై జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి డిఎస్ఒ దృష్టికి తీసుకెళ్లామన్నారు. జిల్లాలో కోటి సంచులకుపైగా అందజేయడం జరిగిందని చెప్తారన్నారు. ఇచ్చిన సంచుల్లో సగం సంచులు చిరిగి పోతున్నాయని, రైతుభరోసా అధికారులు కూడా అసలు రైతులకు ఇవ్వకుండా గోనెసంచులు మధ్యవర్తులకు ఇస్తున్నారని ఆరోపించారు. జిల్లాలో అధికారులు 7.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా వేశారని, ఇప్పటివరకు 3.70 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లోనే సంచుల కొరత తీవ్రంగా ఉంటే మిగతా రైతుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. తక్షణం రైతులందరికీ గోనెసంచులు ఇచ్చి, ధాన్యం కొనుగోలు ముమ్మరం చేయాలని డిమాండ్ చేశారు.

సమతా సంస్థ రజతోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - పెనుమంట్ర


బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

మండలంలోని పొల మూరు ఎస్‌సి కమ్యూనిటీ హాల్‌లో సోమవారం సమతా ఎడ్యుకేషనల్ ట్రస్ట్ 25వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ప్రముఖ న్యాయవాది, సామాజిక వేత్త గొల్లపల్లి అంబేద్కర్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ వెయ్యి మైళ్లదూరం అయినా ఒక్క అడుగుతో మొదలైనట్లు 25 సంవత్సరాల క్రితం దళిత విద్యా వికాసం కోసం కీర్తిశేషులు తాడిపర్తి యెర్రయ్య, గంగమ్మ కుమారులు నెలకొల్పిన ట్రస్ట్ నేడు బహుజన వికాసం వరకు విస్తరించి అనేక మండలాల్లో భగవాన్ బుద్ధ సేవా సమితి ద్వారా ఆపన్నులను ఆదుకోవడం కోసం పనిచేయడం అభినందనీయమని అన్నారు. ట్రస్ట్ వ్యవస్థాపకుడు తాడిపర్తి సంపత్ రావు మాట్లాడుతూ అంబేద్కర్ వాదులు, దాతృత్వం గల మానవీయ వాదులు అందించిన సహకారం, ముఖ్యంగా ట్రస్ట్ కార్యక్రమాలకు ప్రాచుర్యం కల్పించిన వివిధ పత్రికా విలేకరులకు సదా రుణపడి ఉంటామన్నారు. అనంతరం జిల్లాస్థాయి అంబేద్కర్ పాటల పోటీ విజేతలు గండి ప్రకాశరావు(ప్రథమ) బి.శు భశ్రీ(ద్వితీయ) పి.వంశీ (తృతీయ)లకు రూ.2 వేలు, రూ.15వేలు, రూ.వెయ్యి, మెమెంటోలను అందించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రముఖ చిత్రకారుడు తోకల మోహనరావు, బహుజన గాయకుడు సోడదాసి జై పాల్, నాటక నంది గ్రహీత, బహుజన గాయకుడు, ఆర్‌టిసి కండక్టర్ మానుకొండ సూరిబాబులను ఘనంగా సత్కరించారు. తదనంతరం ఎస్‌సి, ఎస్‌టి మండల స్థాయిలో 556 మార్కులతో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కాకర రాజేశ్వరరావు, సామాజిక వేత్త పేరురి మురళీకుమార్, బాతు వేణు గోపాల్, సాహితీవేత్త మునిబాబు, దిద్దే చంద్రశేఖర్ పాల్గొన్నారు.

రాత్రయితే కరెంటు కోత..

ఉక్కపోతతో ప్రజల అవస్థలు

ప్రజాశక్తి - పెనుమంట్ర

మండల గ్రామాల్లో అప్రకటిత విద్యుత్ కోతలతో కరెంటు వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమయం, సందర్భం లేకుండా ప్రతిరోజూ రాత్రి వేళ పలుమార్లు గంటలకు గంటలు కరెంటుకు అంతరాయం కలగడం వల్ల వృద్ధులు, చిన్నపిల్లలు ఉక్కపోతతో అల్లాడి పోతున్నారు. ఈ విషయం మీద ఆయా ప్రాంత విద్యుత్ కార్యాలయాలకు ఫోన్ చేస్తే ఎంగేజ్ రావడం పరిపాటి అయ్యిందని వినియోగదారులు వాపోతున్నారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం సాధారణ ఎన్నికల పోలింగ్ రోజు దగ్గర పడడం వల్ల గ్రామాల్లో రాజకీయ లావాదేవీలు అన్నీ మూడో కంటికి తెలీకుండా చక్కబెట్టడానికే ఈ అప్రకటిత విద్యుత్ కోతలని పలువురు తీవ్రంగా విమర్శిస్తున్నారు.

ప్రశాంతంగా ఎపిఐసెట్

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం రూరల్

వాసవీ ఇంజినీరింగ్ కళాశాలలో ఎంబిఎ, ఎంసిఎ ప్రవేశాలకు సోమవారం నిర్వహించిన ఎపిఐసెట్ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని ఆ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ డాక్టర్ కుసుమ కుమారి పేర్కొన్నారు. ఈ సదర్భంగా ఆమె మాట్లాడుతూ ఉదయం నిర్వహించిన పరీక్షల్లో 250 మందికి 241 మంది హాజరయ్యారని, మధ్యాహ్నం నిర్వహించిన పరీక్షల్లో 250 మందికి 231 మంది హాజరయ్యారని ఆమె తెలిపారు. పరీక్ష కేంద్రం కోఆర్డినేటర్ నటరాజ, సిస్టమ్స్ అడ్మిన్ కొల్ల సురేష్, టిసిఎస్ ప్రతినిధులు పరీక్ష పనితీరును పర్యవేక్షించారని ఆమె వివరించారు.

వైసిపిలోకి కనకదుర్గాదేవి

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

పట్టణానికి చెందిన ప్రముఖ మహిళా నాయకురాలు మల్లిపూడి కనకదుర్గ దేవి జనసేనని వీడి వైసిపిలో చేరారు. ఆమెకు కండువా వేసి మంత్రి కొట్టు సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. మల్లిపూడి కనకదుర్గాదేవి 2009లో చిరంజీవి ప్రజారాజ్యం మహిళా విభాగం, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఆమె పదవులు నిర్వహించారు. అనంతరం జనసేనలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి కొట్టు మాట్లాడుతూ గత 15 ఏళ్లగా రాజకీయాల్లో కొనసాగుతున్న మల్లిపూడి కనకదుర్గాదేవి అత్యంత చురుకైన నాయకురాలని ప్రశంసించారు. జగనన్న సంక్షేమ పాలనకు ఆకర్షితురాలై వైసిపిలో చేరడం శుభపరిణామం అన్నారు. ఆమె చేరిక ఈ ఎన్నికల్లో వైసిపి విజయానికి దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా వైసిపిలో చేరిన మల్లిపూడి కనక దుర్గాదేవి మాట్లాడుతూ వైసిపితోనే మహిళా సాధికారత సాకారం అవుతుందన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు కొట్టు సత్యనారాయణ నాయకత్వం కావాలన్నారు. మహిళలు, యువతుల రక్షణకు కొట్టు ఎంఎల్ఎగా ఉంటేనే సాధ్యపడుతుందన్నారు. ఈ ఎన్నికల్లో వైసిపి ఘన విజయానికి, తాడేపల్లిగూడెం ఎంఎల్ఎగా కొట్టు సత్యనారాయణను, నరసాపురం ఎంపీగా గూడూరి ఉమాబాలను అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు తన వంతు కృషి చేస్తానని ఆమె ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కొట్టు నాగేంద్ర, బొద్దాని శ్రీనివాస్, రామగాని శ్రీనివాస్, ఉండి శ్రీనివాస్ పాల్గొన్నారు.


'అవినీతి ఎంఎల్ఎను ఇంటికి సాగనంపండి'

ప్రజాశక్తి - ఆచంట

రైతుల దగ్గర నుంచి ధాన్యాన్ని లూటీ చేసి, బస్తాకు 10 కేజీల వరకు దోపిడీ చేసి రూ.60 నుంచి రూ.70 కోట్లు దండుకున్న అవినీతి ఎంఎల్ఎను ఈ ఎన్నికల్లో ఇంటికి సాగనంపాలని జెడ్‌పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు అన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో ఆయన కనీసం సర్పంచి, ఎంపిటిసి, ఎంపిపి, జెడ్‌పిటిసి సభ్యులను కూడా గౌరవించలేకపోవడం హేయమైన చర్య అన్నారు. పితాని కులమతాలకు అతీతంగా, ముక్కు సూటిగా మాట్లాడే వ్యక్తిని, ఎవరిని మభ్యపెట్టి మోసం చేసే వ్యక్తి కాదన్నారు. నర్సాపురం బిజెపి అభ్యర్థి శ్రీనివాస్ వర్మను కించపరిచి మాట్లాడడంపై తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు గొడవర్తి శ్రీరాములు, తమ్మినీడి ప్రసాద్ పాల్గొన్నారు.

ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలి

సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి



బుట్టాయగూడెం : మాట్లాడుతున్న ఎ.రవి

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని పలువురు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సిపిఎం పోలవరం నియోజకవర్గ కన్వీనర్ తెల్లం దుర్గారావు అధ్యక్షతన సోమవారం బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మరోసారి అధికారంలోకొస్తే దేశం మరింతగా వెనకబడుతుందన్నారు. బిజెపి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సక్రమంగా అమలు చేయలేదన్నారు. నిత్యం ధరలు పెంచుతూ సామాన్యులపై పన్నుల భారం విధించారన్నారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు రోజురోజుకు పెంచారన్నారు. ఒక వైపు ధరలు పెంచుతూ మరో వైపు ప్రభుత్వ ఆస్తులను అంబానీ, అదానీలకు కారు చౌకగా కట్టబెట్టారని విమర్శించారు. ప్రస్తుత ఎన్నికల్లో హిందూ ముస్లిం క్రిస్టియన్ల పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నారన్నారు. బిజెపికి మద్దతుగా ఉన్న వైసిపి, టిడిపి, జనసేనలకు ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. బిజెపి గిరిజన హక్కులను కాలరాస్తుందన్నారు. ఇప్పటికైనా ఆదివాసీలకు అన్యాయం చేస్తున్న బిజెపికి, మద్దతు పలికే టిడిపి, జనసేన, వైసిపిలకు ప్రజలే సరైన గుణపాఠం చెబుతారాన్నారు. ఇండియా వేదకి అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.కృష్ణచైతన్య మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి నిరుద్యోగులకు ప్రతి ఏటా రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామని, నల్లధనం బయట పెట్టి ప్రతిఒక్కరికీ రూ.15 లక్షలు ఖాతాలో వేస్తామని మోసపూరిత హామీ ఇచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రాజధాని లేదని, విశాఖ రైల్వే జోన్ ఇవ్వడంలో బిజెపి విఫలమైందని చెప్పారు. లాభాల్లో ఉన్న విశాఖ ఉక్కును ప్రయివేటీకరించేందుకు బిజెపి దిగజారి పోయిందన్నారు. విశాఖ ఉక్కును కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కాంగ్రెస్ పోలవరం ఎంఎల్ఎ అభ్యర్థి దువ్వెల సృజన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో తొమ్మిది పథకాలు అమలు చేయనుందన్నారు. మొదటి సంవత్సరం కేంద్రం ద్వారా 30 లక్షలు, రాష్ట్రం ద్వారా 2.25 లక్షలు ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ఉపాధి హామీ కూలీకి రూ.400 చెల్లిస్తామన్నారు. ఈ బహిరంగ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తెల్లం రామకృష్ణ, మొడియం నాగమణి, జిల్లా కమిటీ సభ్యులు తామ ముత్యాలమ్మ, ఎ.ఫ్రాన్సిస్, మండల కార్యదర్శులు వై.నాగేంద్రరావు, ఎం.జీవరత్నం, ఎస్.రాంబాబు, ఎం.దుర్గారావు, నాయకులు ఉడతా వెంకటేష్, వెట్టి వీరయ్య పాల్గొన్నారు.



కలిదిండి : మాట్లాడుతున్న డివిఎన్‌విడి ప్రసాద్

సిపిఎం ఆధ్వర్యంలో ప్రచారయాత్ర

కలిదిండి : రాష్ట్రానికి పదేళ్లుగా ద్రోహం చేస్తున్న బిజెపిని, ఆ పార్టీతో పొత్తు పెట్టుకున్న టిడిపి, జనసేనలను, తొత్తు పార్టీగా ఉన్న వైసిపిని ఓడించాలని సిపిఎం జిల్లా నాయకులు డివిఎన్‌విడి.ప్రసాద్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కావూరి లావణ్య, ఎంఎల్ఎ అభ్యర్థి బొడ్డు నోబుల్‌లను గెలిపించాలని కోరుతూ సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో ప్రచార యాత్ర నిర్వహించారు. ఈ ప్రచారయాత్ర భాస్కరరావుపేట, మూలంక, పెదలంక, మట్టగుంట, యడవల్లి, కొండంగి, సున్నంపూడి, తాడినాడ, పోతుమర్రు, కలిదిండి, గురువాయిపాలెం, సాన రుద్రవరం, కోరుకొల్లు గ్రామాల్లో సాగింది. ఈ సందర్భంగా వివిధ గ్రామాల్లో జరిగిన ప్రచార సభల్లో ప్రసాద్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని కోరారు. బిజెపి ప్రభుత్వం పదేళ్లుగా రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు విషయాల్లో నిధులు కేటాయించకుండా అన్యాయం చేసిందన్నారు. రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిన బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. బిజెపితో జతకట్టిన టిడిపి, జనసేనలను, తొత్తుగా వ్యవహరిస్తున్న వైసిపిని ఓడించాలన్నారు. దేశాన్ని కాపాడుకోవడానికి, రాష్ట్రాన్ని రక్షించుకోవడానికి ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ ప్రచార యాత్రకు సిపిఎం కలిదిండి మండల కార్యదర్శి ఎస్.మహంకాళి నాయకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు భాస్కరరావు, మహేష్, అనిల్, సత్యనారాయణ, శ్రీను పాల్గొన్నారు.

పకడ్బందీగా ఇవిఎంల కమిషనింగ్ ప్రక్రియ

ఎన్నికల పరిశీలకులు రామన్

ప్రజాశక్తి - చింతలపూడి

ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఇవిఎం కమిషనింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ఎన్నికల పరిశీలకులు ఎస్ఎ.రామన్ అన్నారు. చింతలపూడి మార్కెట్ యార్డులోని స్ట్రాంగ్ రూమ్‌లో చింతలపూడి నియోజకవర్గ పరిధిలోని 273 పోలింగ్‌స్టేషన్లకు ఉపయోగించే ఇవిఎం కమిషనింగ్ ప్రక్రియను ఆయన సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇవిఎం కమిషనింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని సంబంధింత సిబ్బందికి సూచించారు. వీరితో పాటు చింతలపూడి రిటర్నింగ్ అధికారి, జంగారెడ్డిగూడెం ఆర్‌డిఒ కె.అద్దయ్య ఉన్నారు.


18 నుంచి చినవెంకన్న కళ్యాణోత్సవాలు

ప్రజాశక్తి - ద్వారకాతిరుమల

ద్వారకాతిరుమల చినవెంకన్న వైశాఖ మాస తిరు కళ్యాణ మహోత్సవాలు ఈ నెల 18వ తేదీ నుంచి 25వ తేదీ వరకు జరగనున్నాయి. 18న స్వామి అమ్మవార్లను పెండ్లి కుమారుని పెండ్లి కుమార్తెను చేయడం, 19న ధ్వజారోహణం, 22న శ్రీవారి కళ్యాణోత్సవం, 23న స్వామి వారి రథోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి వేంద్ర త్రినాధరావు తెలిపారు.

బిజెపి పొత్తు, తొత్తు పార్టీలను ఓడించాలి

సిపిఎం పశ్చిమ జిల్లా కార్యదర్శి బి.బలరాం



తణుకు : మాట్లాడుతున్న బి.బలరాం

ప్రజాశక్తి- తాడేపల్లిగూడెం

రానున్న ఎన్నికల్లో ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని, బిజెపి పొత్తు, తొత్తు పార్టీలను ఓడించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతకాయల బాబూరావు, కర్రి నాగేశ్వరరావు అన్నారు. వారి ఆధ్వర్యంలో స్థానిక గాంధీ రెడ్డి కాంప్లెక్స్ నుంచి పోలీస్‌స్టేషన్‌కు సోమవారం పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ నరసాపురం ఎంపీ అభ్యర్థి కెబిఆర్.నాయుడు, తాడేపల్లిగూడెం ఎంఎల్ఎ అభ్యర్థి మార్నీడి శేఖర్ (బాబ్జి)లను గెలిపించాలని కోరారు. దేశంలో, రాష్ట్రంలో ఇప్పుడున్న ప్రభుత్వాలు పేద, మధ్యతరగతి వారి పొట్టల మీద కొడుతున్నాయని, రాజ్యాంగాన్ని కూడా మార్చేలా ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు, జగన్, పవన్ కళ్యాణ్ ఈ ముగ్గురు ప్రత్యక్షంగా,పరోక్షంగా మోడికి వంగి వంగి సలాం చేస్తూ, ఆంధ్ర రాష్ట్ర ప్రజల భవిష్యత్తును తాకట్టు పెడుతున్నారన్నారు. ప్రజలందరూ ఇండియా వేదికను గెలిపించుకోకపోతే దేశ, రాష్ట్ర ప్రజలకు ఇబ్బందులు తప్పవన్నారు. ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం, జిల్లా సెక్రటేరియట్ సభ్యులు చింతకాయల బాబూరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిరపరపు రంగారావు, సిపిఎం పెంటపాడు మండల కన్వీనర్ చిర్ల పుల్లారెడ్డి, సిపిఐ పట్టణ నాయకులు మండల నాగేశ్వరరావు, సిఐటియు పట్టణ అధ్యక్షులు జవ్వాది శ్రీను, కార్యదర్శి కరెడ్ల రామకృష్ణ పాల్గొన్నారు.

ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలి

తణుకు : ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం కోరారు. స్థానిక శ్రీసత్యనారాయణ స్పిన్నింగ్ మిల్ కార్మికులతో సోమవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపితో పొత్తు పెట్టుకున్న పార్టీలను ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. కార్మిక చట్టాలను తొక్కే విధంగా మోడీ ప్రభుత్వం అనుసరిస్తుందన్నారు. ఎన్నికల్లో ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి భీమారావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకొచ్చాక అన్ని రంగాలను విస్మరించిందన్నారు. ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేసే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని, ఎన్నికల్లో ఈ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. అనంతరం తణుకు, పైడిపర్రు, మండపాక, వేల్పూరు, రేలంగి గ్రామాల్లో రోడ్ షో నిర్వహించి ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నరసాపురం ఎంపీ అభ్యర్థి కెబిఆర్.నాయుడు, తణుకు ఎంఎల్ఎ కడలి రామారావు, సిపిఎం జిల్లా కార్యదర్శి పివి.ప్రతాప్, సిపిఐ పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు, సిపిఎం నాయకులు కామన మునిస్వామి, పి.దక్షిణామూర్తి, వెంకటేశ్వరరావు గోవిందరాజు, గుబ్బల గోపీ, త్రిమూర్తులు, మాజీ ఎంపీ కనుమూరి బాపిరాజు, కార్మికులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రారంభం



భీమవరం : ఓట్లు వేసేందుకు బారులు తీరిన ఉద్యోగులు

పాలకొల్లులో ఉత్సాహంగా పోస్టల్ బ్యాలెట్

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లు ఎంఎంకెఎన్ఎం మున్సిపల్ హైస్కూల్లో సోమవారం పోస్టల్ ఓటింగ్ ప్రారంభమైంది. మొత్తం 1975 మంది ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించువాల్సి ఉంది. సోమవారం సాయంత్రం ఐదు గంటల వరకు దాదాపు వెయ్యి మందికి పైగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొత్తం మూడు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి శివన్నారాయణరెడ్డి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉదయం ఎనిమిది గంటలకే ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు తరలివచ్చారు. మహిళలు సైతం ఎండను లెక్కచేయకుండా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ప్రధాన పార్టీలు ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేశాయి.

888 ఓట్లు పోల్

నరసాపురం : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మొదటి రోజు సోమవారం నరసాపురం నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ప్రారంభమయ్యాయి. పట్టణంలోని వైఎన్ కళాశాలలో ఆడిటోరియం పక్కన ఐదు బూత్‌లలో ఉదయం తొమ్మిది గంటల నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ప్రారంభమయ్యాయి. నియోజకవర్గంలో మొత్తం 1583 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉన్నాయని, వాటిలో 888 ఓట్లు పోల్ అయ్యాయని ఆర్ఒ, ఆర్‌డిఒ ఎం.అచ్యుత్ అంబరీష్ తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను ఆయన, నరసాపురం డిఎస్‌పి జి.శ్రీనివాసరావు పర్యవేక్షించారు.

748 ఓట్లు పోల్

ఆచంట : పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ నియోజకవర్గంలో 50 శాతం ప్రశాంతంగా జరిగినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.స్వామినాయుడు తెలిపారు. నియోజకవర్గంలో 1439 పోస్టల్ బ్యాలెట్ ఉన్నాయి. 138 బ్యాలెట్‌లను ఉద్యోగులు పనిచేస్తున్న నియోజకవర్గంలో వారు అక్కడే ఓటు వేసే విధంగా పంపించారు. పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌లో 748 మంది ఓటు హక్కు వినియోగించుకున్నట్లు స్వామినాయుడు తెలిపారు. ఇతర జిల్లాలోని నియోజకవర్గంలో ఓటు హక్కు కలిగి ఇక్కడ విధులు నిర్వహిస్తున్న 107 మంది కూడా ఓటు హక్కును వినియోగించినట్లు తెలిపారు. స్థానిక ఎంవిఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఐదు రూముల్లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అభ్యర్థుల తరపున ఏజెంట్లకు కూడా అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అభ్యర్థులు ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఓటింగ్ సరళిని ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఐపి శెట్టి, ఎంపిడిఒ నరసింహప్రసాద్, నియోజకవర్గంలో తహశీల్దార్లు, ఎంపిడిఒలు పాల్గొన్నారు.

1034 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోల్

ఉండి : ఉండి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి భీమవరం ఎస్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ విజయవంతంగా సాగిందని రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ సివి ప్రవీణ్‌ఆదిత్య తెలిపారు. సోమవారం ఎన్నికల విధులు నిర్వహిస్తున్న 1034 మంది ఉద్యోగులు కళాశాల నార్త్ బ్లాక్‌లో పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోగా అందులో ఉండి నియోజకవర్గానికి సంబంధించి 896 మంది, ఇతర జిల్లాల నియోజకవర్గాలకు సంబంధించి 138 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారన్నారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగంలో ఉద్యోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఐదు కౌంటర్లు ఏర్పాటు చేశామని చెప్పారు. వాటిలో ఉండి నియోజకవర్గానికి నాలుగు, ఇతర జిల్లాలకు సంబంధించి ఒక కౌంటర్ ఏర్పాటు చేశామన్నారు. హెల్ప్‌డెస్కులు ఏర్పాటు చేసి ప్రతి డెస్క్‌కు ఆరుగురు సిబ్బందిని నియమించి ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు సహకారం అందించామని చెప్పారు. తాగునీరు సౌకర్యాలను కూడా ఏర్పాటు చేశామన్నారు.

ఉద్యోగ ఓటర్లకు ప్రలోభాల ఎర..!

ఆచంట : పోస్టల్ బ్యాలెట్ ఓటర్లకు నియోజకవర్గంలో ప్రధాన పార్టీలు ప్రలోభాల ఎరవేసినట్లు సమాచారం. ప్రధాన పార్టీల్లో ఒకటి సుమారు రూ.2 వేలు విలువ జేసే వెండి గిన్నెలు పంపిణీ చేయగా, మరో ప్రధాన పార్టీ రూ.వెయ్యి చొప్పున నగదు పంపిణీ చేసినట్లు తెలిసింది. పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ పూర్తయ్యేంతవరకూ ఆయా పార్టీల ముఖ్య నాయకులు, అనుయాయులు సమీప ప్రాంతాల్లో తిరుగాడుతూ ఉద్యోగులను ప్రలోభపెట్టే ప్రయత్నం చేసినట్లు సమాచారం.